

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

ఆత్మవిశ్వాసంతో ముందుకు పోదాం. ప్రపంచాన్ని జయించే శక్తి తెలుగు జాతికి ఉంది. పేదరికం లేని సమాజం చూడాలి. దేశంలో ప్రముఖపాత్ర యువకులది. భారతదేశ సంపద యువశక్తి. విశాఖలో విజన్ డాక్యుమెంట్ 2047ను ఆవిష్కరించడం నా పూర్వజన్మ సుకృతం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టాలని విజన్ డాక్యుమెంట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

జగన్‌రెడ్డి ప్రచార పిచ్చికి రూ.500 కోట్ల ప్రజల సొమ్ము తగలేసిన ఏపీడీసీ 5

ఆ సినీ ప్రముఖులు రోజా చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి: అనిత 5

తగ్గని జోరు.. ఆగని పోరు! రాష్ట్ర వ్యాప్తంగా 27వ రోజూ అలుపెరగని నిరసనలు 7

## చంద్రబాబుకు 17 ఏ వర్తిస్తుంది..

# సుప్రీంకోర్టులో బలమైన వాదనలు

### విచారణ నేటికి వాయిదా



న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్మెంట్ వ్యవహారంలో అరెస్టయిన టీడీపీ అధినేత చంద్రబాబుకు 17 ఏ సెక్షన్ వర్తిస్తుందని ఆయన తరఫు న్యాయవాదులు సుప్రీం కోర్టులో బలమైన వాదనలు వినిపించారు. అవినీతి నిరోధక చట్టం లోని సెక్షన్ 17 ఏ ప్రకారం గవర్నర్ అనుమతి తీసు కోకుండా తనపై చర్యలు తీసుకోవడం.. అరెస్టు చేయడం.. రిమాండ్ కు పంపడం చట్ట విరుద్ధమని, దీనిపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చంద్రబాబు దాఖలు చేసిన ఎస్ఎల్‌పీపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం దీనిపై విచారణ చేపట్టింది. చంద్రబాబు తరఫు న్యాయవాదుల సుదీర్ఘ వాదనల అనంతరం విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది.

గతంలో పార్లమెంట్ చేసిన చట్టం ప్రకారం.. చంద్రబాబుకు 17ఏ వర్తిస్తుందన్న అభిప్రాయం న్యాయవర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. మరోపక్క ఏసీబీ కోర్టుతో పాటు, హైకోర్టులోనూ చంద్రబాబుకు ఊరట దక్కని నేపథ్యంలో టీడీపీ నేతలు, శ్రేణుల ఆశలన్నీ సుప్రీంకోర్టుపైనే ఉన్నాయి. నిరపరాధి అయిన తమ నేతకు దేశ అత్యున్నత న్యాయస్థానంలో తప్పక సానుకూల ఉత్తర్వులు వస్తాయని నమ్మకంతో ఉన్నారు. అదే విధంగా మేధావులు, తటస్థులు కూడా చంద్రబాబుకు అనుకూలంగా ఉత్తర్వులు వస్తాయని ఎదురుచూస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే, అభిషేక్ మను సింఘ్వీ, సిద్ధార్థ లూథ్రా సుదీర్ఘంగా, గతంలో వచ్చిన తీర్పులను ప్రస్తావిస్తూ బలమైన వాదనలు వినిపించారు. హరీశ్ సాల్వే 17ఏ లోని నిబంధనలను ఒక్కొక్కటిగా బెంచ్ ముందు పెట్టారు.

దీంతో మీ క్లయింట్ కేసులో 17ఏ వర్తిస్తుందనడానికి ఆధారాలు కనిపిస్తున్నాయని జస్టిస్ అనిరుద్ధబోస్ సైతం పేర్కొన్నారు. న్యాయపరమైన అంశాలు ఉన్నాయన్నారు. అవును.. బెంచ్ పరిశీలన వాస్తవమే. ఈ కేసులో అందరికీ బెయిల్ వచ్చింది. అసలు అరెస్ట్ అనేదే చట్టవిరుద్ధం అని సాల్వే బదులు ఇచ్చారు. ఇదంతా చూస్తే 10 శాతం ప్రభుత్వం ముందుగా ఇచ్చి 90 శాతం సీమెన్స్ తర్వాత పెట్టడం మూలాన వచ్చినట్లుందని జస్టిస్ త్రివేది అభిప్రాయపడ్డారు. నిధుల విడుదల అనేది మంత్రివర్గ నిర్ణయం. ముఖ్యమంత్రిని బాధ్యుడిని చేయలేరు. కేసులో ఉన్న వాస్తవాలపై

- మిగతా 2లో..

# పెత్తందారి జగన్, పేదల మధ్యే యుద్ధం

### తన అవలక్షణాలు ఎదుటివారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్‌రెడ్డి నైజం



నాలుగున్నరేళ్లుగా జగన్‌రెడ్డి కంటికి వైసీపీ ప్రజాప్రతినిధులు కనిపించలేదు. తాడేపల్లి ప్యాలెస్‌లోకి వారికి అనుమతి లేదు. పంచాయతీల నిధులు రూ.8,600 కోట్లు దారిమళ్లింపును ప్రశ్నించిన వైసీపీ సర్పంచులపై లాఠీ ఛార్జి చేయించారు. అక్రమ కేసులతో జైల్లో పెట్టారు. ఎన్నికలు సమీపించడంతో ఇప్పుడు వైసీపీలోని ప్రజాప్రతినిధులపై కపట ప్రేమ ఒలకబోస్తున్నారు.

పేదలపై జగన్ రెడ్డిది కొంగజపం. పేదలపై చూపేది కపట ప్రేమ. పేదలకు జగన్‌రెడ్డి చేసింది నమ్మక ద్రోహం. జగన్ రెడ్డిని మించిన పెత్తందారు మరెవరూ లేరు. పేదల ద్రోహి జగన్ రెడ్డి మాత్రమే.

చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను సొంత కాళ్లపై నిలబెట్టేందుకు ప్రవేశపెట్టిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సబ్ ప్లాన్ నిధులు రూ.1.14 లక్షల కోట్లను జగన్ రెడ్డి దారి మళ్లించారు. 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల్ని కాజేస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 10శాతం రిజర్వేషన్లు కోత కోసి 16,800 రాజ్యాంగబద్ధ పదవుల్ని వారికి దూరం చేశారు. బీసీ జనగణన తీర్మానంపై కేంద్రాన్ని కనీసం ప్రశ్నించకుండా ద్రోహం చేస్తున్నారు. ఆదరణ పథకాన్ని రద్దు చేసి చేతి వృత్తుల వారిని దగా చేశారు. విదేశీ విద్య, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, స్టడీ సర్కిల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లాంటి విద్యా పథకాలు దూరం చేశారు. పేదల కాలనీల్లోని స్కూళ్లను మూసివేసి 3లక్షల మంది చిన్నారులకు చదువులు దూరం చేశారు. ఎయిడెడ్ స్కూళ్ల ఆస్తుల్ని కాజేశారు.

- మిగతా 4లో..

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై డిఫెన్సులో జగన్‌రెడ్డి?

- దేశ, విదేశాల్లో నిరసనలతో బెంబేలెత్తిన ముఖ్యమంత్రి
- తాను లండన్‌లో ఉన్నప్పుడు పోలీసులు అరెస్టు చేశారంటూ నాటకం
- అరెస్టు తప్పయితే దిద్దుబాటు చేసుకోవచ్చుకదా!
- చంద్రబాబుపై కక్ష లేదంటూ బూటకపు మాటలు

3

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30న



15

## జగన్‌కు రెండో ఛాన్సా! నాశనమే: సోమిరెడ్డి

4

చైతన్యరథం

## చంద్రబాబుకు 17 ఏ వర్తిస్తుంది..

# సుప్రీంకోర్టులో బలమైన వాదనలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం మసిపూసే ప్రయత్నం చేసిందని సాల్వే బదులిచ్చారు. అయితే, మంగళవారం ఉదయం 10.30 గంటలకు తిరిగి వాదనలు వినిపించేందుకు అనుమతి ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గీ కోరారు. దీంతో రోహత్గి అభ్యర్థనకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

చంద్రబాబు పిటిషన్‌పై ఈ నెల 3నే ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు..హైకోర్టు ముందు దాఖలు చేసిన అన్ని పత్రాలను తమకు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది. దీంతో సోమవారం మళ్లీ వాదనలు కొనసాగాయి. 2018లోనే విచారణ ప్రారంభమైందంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గీ చేసిన వాదనలను ఈ సందర్భంగా జస్టిస్ బేలా ఎం.త్రివేది ప్రస్తావించారు. అనంతరం హరీశ్ సాల్వే వాదిస్తూ రోహత్గీ వాదనే సహేతుకం కాదని, ఎఫ్ఐఆర్‌కు దారితీసిన విచారణ అదికాదని చెప్పారు.

గతంలో ఏదో విచారణ జరిగిందని.. దాన్ని మూసేశారని చెప్పారు. ఆ తర్వాత కొత్త విచారణ ప్రారంభించారని, తెలిపారు. దానికి సంబంధించిన డాక్యుమెంట్లు ఎక్కడున్నాయి? హైకోర్టు వాటిని పరిశీలించిందా అని జస్టిస్ బేలా ఎం.త్రివేది ప్రశ్నించగా.. అసలు సమస్యంతా అక్కడే ప్రారంభమైందని సాల్వే చెప్పారు. సెప్టెంబర్ 19న హైకోర్టు తీర్పు రిజర్వు చేయగా... రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 20న కొన్ని డాక్యుమెంట్లను కోర్టు ముందు ఉంచింది. 19న వాదనలు పూర్తయి తీర్పు వాయిదా పడ్డాక 20న వాటిని కోర్టు ముందు పెట్టింది. 2018లో నేరం జరిగిందన్న వివరాలేవీ రిమాండ్ రిపోర్టులో పేర్కొనలేదు. 2021లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగానే రిమాండ్ రిపోర్టు ఉంది. దాని ఆధారంగా మేం చెప్పదలుచుకుంది 17ఏ వర్తిస్తుందనే. 1959 ఎస్ఈఆర్ 191 కేసు జడ్జిమెంట్ ప్రకారం చట్టసవరణకు ముందు కేసులకు కూడా వర్తిస్తుంది అని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

### రిమాండ్ ఆర్డర్‌నే ఛాలెంజ్ చేస్తున్నాం: హరీశ్ సాల్వే

2018లో విచారణకు సంబంధించిన ఏ డాక్యుమెంట్లనూ ప్రస్తావించలేదు. రిమాండ్‌విధించిన కోర్టు ముందు దానికి సంబంధించిన పత్రాలేవీ లేవు. పత్రాలేవీ సమర్పించకపోయినా రిమాండ్‌కోర్టు 2018కి ముందు నేరం జరిగినట్లు రికార్డు చేసింది అని హరీశ్ సాల్వే సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై జస్టిస్ బేలా ఎం త్రివేది స్పందిస్తూ రిమాండ్ ఆర్డర్‌నే ఛాలెంజ్ చేస్తున్నారా అని ప్రశ్నించగా... అవును రిమాండ్ ఆర్డర్‌నే ఛాలెంజ్ చేస్తున్నామని బెంచ్‌కు హరీశ్ సాల్వే నివేదించారు. అనంతరం విచారణను సుప్రీంకోర్టు మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది. భోజన విరామం అనంతరం వాదనలు తిరిగి ప్రారంభం అయ్యాయి.

### నేరుగా నగదు తీసుకుంటూ పట్టుబడితే తప్ప..!

మంచి, చెడు అనేది పక్కన పెడితే హైకోర్టు నేరం జరిగిన తేదీని పరిగణనలోకి తీసుకుంది. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తేదీని పరిగణనలోకి తీసుకోవాలని మా వాదన. గౌరవనీయమైన కోర్టు దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. 17ఏ అనేది ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తేదీకి వర్తిస్తుందా? లేదా? నేరం జరిగిన తేదీకి వర్తిస్తుందా? అనేది కోర్టు ముందుంచా. నేరుగా నగదు తీసుకుంటూ పట్టుబడితే తప్ప మిగిలిన అన్నింటికి 17 ఏ వర్తిస్తుంది. అవినీతి నిరోధకశాఖ చట్టం ప్రకారం కేసు పెడితే ఈ పాటికే మాకు ఉపశమనం లభించేది అని సాల్వే వాదించారు.

### 2018లో ఎఫ్ఐఆర్ లేదు.. విచారణే లేదు

అయితే, విచారణ ఎప్పుడు ప్రారంభమైందని జస్టిస్ అనిరుద్ధబోస్ ప్రశ్నించగా.. తొలుత వచ్చిన ఫిర్యాదుతో పిటిషనర్‌కు సంబంధమే లేదని సాల్వే వెల్లడించారు. డిజైన్ టెక్, స్కిల్ టెక్ మధ్య జీఎస్టీకి సంబంధించిన ఫిర్యాదు అది. 2018లో ఎఫ్ఐఆర్ లేదు.. విచారణే లేదన్నారు. మరోవైపు, ఒప్పందం ఎవరితో జరిగిందని జస్టిస్ బేలా ఎం త్రివేది ప్రశ్నించగా.. రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం జరిగిందని సాల్వే సమాధానమిచ్చారు. అన్ని పరిణామాలను పరిశీలిస్తే.. కేసు నమోదు, ఫిర్యాదు విచారణ అన్నీ కూడా 2021లోనే జరిగాయి. జూన్ 2018లో ఎఫ్ఐఆర్ లేదు. విచారణే లేదు. 2021 సెప్టెంబర్ 7న ఫిర్యాదు ఆధారంగా ప్రాథమిక విచారణ ప్రారంభమైంది. 2018 జులైకు ముందు జరిగిన నేరాలకు 17ఏ వర్తించదని రాష్ట్ర ప్రభుత్వం వాదనగా ఉందని సాల్వే అన్నారు.

ఆరోపణలన్నీ 2015, 2016కు సంబంధించినవి కాబట్టి ఇప్పటి విచారణలో పరిగణనలోకి తీసుకోలేమని హైకోర్టు భావించింది. వీటన్నింటినీ మేము కోర్టు ముందు ఉంచుతున్నాం. ఫిర్యాదు. విచారణ అన్నీ 2021లో ఉన్నాయి. కాబట్టి 17ఏ వర్తిస్తుందని కోర్టుకు విన్నవిస్తున్నాం. కేసులో ఎప్పుడు ఏం జరిగింది.. వివరాలేంటి? అనే దానిపై ఇప్పుడు మేము ప్రస్తావించట్లేదు. రిమాండ్ ఆర్డర్‌లో స్పష్టంగా 2021లో జరిగిన ప్రాథమిక విచారణ ఆధారంగానే కేసు నమోదు చేసినట్లు ఉంది. 2015-16లో చంద్రబాబు నిధులు విడుదల చేసినట్లు చెబుతున్నారు. నిధుల విడుదల అనేది కేబినెట్ నిర్ణయం. వ్యక్తులకు వర్తింపచేయలేమని సాల్వే అన్నారు.

### 17ఏ తీసుకొచ్చిన కారణం ఇదే..!

17ఏకు ఉన్న అన్వయాన్ని మాత్రమే బెంచ్ ముందు ఉంచదలుచుకున్నా. రాజకీయ ప్రతీకార చర్యలు లేకుండా ఉండడం కోసమే 17ఏ తీసుకొచ్చారు. గత ప్రభుత్వాలపై వేధింపులు లేకుండా ఉండేందుకే చట్టసవరణ జరిగి 17ఏ అమలులోకి వచ్చింది. 17ఏ అమలుపై కేంద్ర ప్రభుత్వం స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్‌వోపీ)ను అన్ని రాష్ట్రాలకు జారీ చేసింది. పబ్లిక్ సర్వెంట్లపై విచారణ చేయాలంటే తప్పనిసరిగా అధీకృత అధికారి నుంచి సమ్మతి అవసరం. ఉద్యోగులనైనా, ప్రజాప్రతినిధులైనా ఎలాంటి పద్ధతి అనుసరించాలన్న దానిపై ఎస్‌వోపీ లో పేర్కొన్నారు. ప్రతీకార చర్యలకు పాల్పడిన సందర్భాలు ఉన్నందునే చట్టానికి సవరణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 17ఏ ప్రకారం ప్రజాప్రతినిధులపై ఏ తరహా విచారణ చేయాలన్నా ముందస్తు అనుమతులు పొందాల్సిందే అని హరీశ్ సాల్వే బలంగా వాదించారు.

అయితే, 17ఏ అన్నది అవినీతిని నిరోధించడంలో భాగంగా వచ్చింది. అవినీతిని నిరోధించడంలో నష్టం జరగకూడదన్న బాధ్యత కూడా ఉంది కదా అని జస్టిస్ త్రివేది ప్రశ్నించారు. మీరన్నది నిజమే..అధీకృత అధికారి నుంచి అనుమతి తీసుకున్నాక కేసు నమోదు, విచారణ చేయడంలో ఎవరికీ అభ్యంతరం లేదు. అవినీతి నిరోధక చట్టాన్ని దృఢతరం చేస్తూనే ప్రజాప్రతినిధులు స్వతంత్రంగా పనిచేసే అవకాశాన్ని 17ఏ కల్పించింది అని సాల్వే వెల్లడించారు. దీంతో వాదనలు విన్న న్యాయస్థానం, ప్రభుత్వం తరపు న్యాయవాది. ముకుల్ రోహత్గీ అభ్యర్థనను దృష్టిలో ఉంచుకుని విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

### 2018లో 17 ఏ తీసుకు వచ్చిన కేంద్రం

ప్రజాప్రతినిధులు పాలసీ పరమైన నిర్ణయాలపై తదుపరి ప్రభుత్వం చేపడుతున్న కక్ష సాధింపులను నిరోధించేందుకు కేంద్రం తీసుకు వచ్చిన ఏసీబీ చట్టంలోని 17 ఏ సెక్షన్ పై సుప్రీంకోర్టు ఇవ్వబోయే రూలింగ్ దేశవ్యాప్తంగా అనేక కీలక పరిణామాలకు వేదిక అయ్యే అవకాశం ఉంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని.. .. అడ్డగోలుగా ఆరోపణలు చేస్తూ కనీస ఆధారాలు లేకుండా ఏపీ సర్కార్ కేసులు పెట్టి నెల రోజులుగా జైల్లో ఉంచగలిగింది. ఇప్పుడీ కేసు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. రాఫెల్ లో భారీ స్కాం జరిగిందని కాంగ్రెస్ పార్టీ గతంలో ఆరోపించింది. విచారణ కోసం న్యాయస్థానాలను ఆశ్రయించింది. ఇలాంటి సమయంలో కేంద్ర ప్రభుత్వం అవినీతి నిరోదక చట్టానికి సవరణ చేసి 17 ఏ తీసుకు వచ్చింది. ప్రభుత్వాలు మారినప్పుడు కక్ష సాధింపులు, తప్పుడు విధానాలతో అంతకు ముందు ప్రభుత్వం నిర్వహించిన వారిపై వేధింపులు ఉండకుండా.. 17 ఏ సెక్షన్ తెచ్చింది. దీని ప్రకారం కేసులు పెట్టాలన్నా.. దర్యాప్తు చేయాలన్న రాష్ట్రాల్లో అయితే గవర్నర్.. కేంద్రంలో అయితే రాష్ట్రపతి అనుమతి తీసుకోవాల్సి ఉంది. అప్పట్నుంచి బీజేపీకి చెందిన పలువురు ఈ సెక్షన్ ద్వారా రక్షణ పొందారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప కూడా రక్షణ పొందారు. ఇప్పుడు చంద్రబాబుకు 17 ఏ వర్తించదంటూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదిస్తున్న ముకుల్ రోహత్గి గతంలో .. యడ్యూరప్పకు 17 ఏ వర్తిస్తుందంటూ వాదించి అనుకూలంగా ఉత్తర్వులు పొందగలిగారు. చంద్రబాబు విషయంలో మాత్రం అందుకు భిన్నంగా వాదిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ ప్రత్యర్థుల్ని వేధించేందుకు కనీస ఆధారాలు లేకుండా కేసులు పెడుతున్నాయి. దీన్ని నివారించేందుకు ముందుగా గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం తీసుకోవాలని బిల్లులో పెట్టారు. తమ దగ్గర ఆధారాలు ఉన్నాయని ఏపీ సర్కార్ భావిస్తే గవర్నర్ అనుమతి ఎందుకు తీసుకోలేదన్నది కీలకం. గవర్నర్ అనుమతి తీసుకోలేదు. అరెస్టు చేసిన తర్వాత కూడా తీసుకున్నామని కానీ.. తీసుకునే ప్రయత్నం చేశామని కానీ ఎక్కడా చెప్పలేదు. ఈ సెక్షన్ చంద్రబాబుకు వర్తించదని మాత్రం వాదిస్తున్నారు. అయితే కొంత మందికి వర్తించినది చంద్రబాబుకు ఎందుకు వర్తించదనేది ఇక్కడ కీలకంగా మారింది. ఆ కేసు విచారణ ముందే ప్రారంభమైందని సీఐడీ అధికారులు కథలు చెబుతున్నారు. ఎఫ్ఐఆర్ నమోదైన తర్వాత జరిగేదే విచారణ, అంతకు ముందు జరిగేది ఎలాంటి విచారణ కాదని న్యాయవర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# చంద్రబాబుకు దక్కని ఊరట

## మూడు ముందస్తు బెయిల్ పిటిషన్లు కొట్టేసిన హైకోర్టు

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన మూడు ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. ఫైబర్‌నెట్, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, అంగళ్లు కేసుల్లో ఆయన దాఖలు చేసిన ముంద స్తు బెయిల్ పిటిషన్లపై సోమవారం ఏపీహైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ మూడు కేసులపై హైకోర్టు ఇటీవల విచారణ పూర్తిచేసి తీర్పును రిజర్వుచేసింది.తాజా గా ఆయా కేసుల్లో తీర్పు వెల్లడించింది.

ఏపీ రాజధాని నగరానికి సంబంధించిన బృహత్ ప్రణాళిక డిజైనింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు, దాన్ని అనుసంధానించే రహదారుల ఎలైన్‌మెంట్ వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని వైకాపా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ గత ఏడాది మే 9న పలువురిపై కేసు నమోదు చేసింది. చంద్రబాబును మొదటి నిందితుడిగా సీఐడీ పేర్కొంది. ఈ కేసులో తనకు ముందస్తు బెయిలు మంజూరు చేయాలంటూ చంద్రబాబు పిటిషన్ వేశారు. చంద్ర బాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థలూథ్రా వాదనలు వినిపించారు. సీఐడీ తరపున ఏజీ శ్రీరామ్ వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ నేడు తీర్పు వెలువరించింది.

గత ప్రభుత్వహయాంలో ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అక్రమాలు జరిగాయంటూ చంద్రబాబుపై సీఐడీ కేసు నమోదుచేసింది.దీనిపై ఆయన హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో చంద్ర బాబు తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ లూథ్రా, సిద్ధార్థ అగర్వాల్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ

శ్రీరామ్ వాదించారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలకు చంద్రబాబుని బాధ్యుడ్ని చేయడం సరికాదని ఆయన తరపు న్యాయవాదులు వాదించారు. రాజకీయ కక్షతో మాత్రమే కేసు నమోదు చేశారని కోర్టుకు వివరిం చారు. రెండేళ్ల క్రితం కేసుపెట్టి చంద్రబాబుకు నోటీసు లు ఇవ్వలేదని, హఠాత్తుగా ఆయన పేరును చేర్చారని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ... ప్రాథమిక విచారణలో చంద్రబాబు పేరు లేదు కాబట్టి కేసులో లేరనడం సరికాదన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేశాక చంద్రబాబు ప్రమేయాన్ని గుర్తించినట్లు కోర్టుకు వివరించారు. ఇరు పక్షాల వాదనలు అనంతరం తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు... తాజాగా ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.




మరోవైపు అంగళ్లు ఘటనలో పోలీసులు నమోదు చేసిన కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి' పేరిట గత ఆగస్టు 4న అన్నమయ్య జిల్లాలో చంద్రబాబు పర్యటించారు. అంగళ్లు మీదుగా ఆయన వెళుతున్నప్పుడు వైకాపా శ్రేణులు కవ్వింపు చర్యలకు

పాల్పడడం, తెదేపా కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొన్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో తెదేపా అధినేత చంద్రబాబు సహా ఆ పార్టీకి చెందిన మొత్తం 179 మంది నేతలపై కురబలకోట మండలం ముదివేడు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా హైకోర్టు కొట్టివేసింది.

#### ఐఆర్ఆర్ కేసులో నారాయణ భార్య సహా

## మరో నలుగురిని నిందితులుగా చేర్చిన సీఐడీ

విజయవాడ: అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) కేసులో సీఐడీ మరో పిటిషన్ దాఖలు చేసింది. కొత్తగా మరో నలుగురిని సీఐడీ అధికారులు నిందితులుగా చేర్చారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ మంత్రి నారాయణ భార్య రమాదేవితో పాటు ప్రమీల, రావూరి సాంబశివరావు, ఆవుల మణి శంకర్ లను నిందితులుగా చేర్చారు. వీరిపై ఐపీసీ 120 బీ, 409, 420, 34,35, 37, 166, 167 రెడ్ విత్ 13 (2) పీఓసీ చట్టంలోని 13 (1) (సీ) (డీ) సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు.

విజయవాడ ఏసీబీ కోర్టులో సీఐడీ అధికారులు ఈమేరకు పిటిషన్‌ను దాఖలు చేశారు. ఇప్పటికే అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆయన మంగళవారం విచారణకు హాజరుకానున్నారు. కాగా.. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా.. ఆ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పును వెలువరించింది. అటు హైకోర్టు తీర్పును వెలువరించిందో లేదో.. ఇటు సీఐడీ ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మరికొందరి పేర్లను చేరుస్తూ మరో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం.

## చంద్రబాబు అరెస్ట్ తెలుగువారందరినీ
## కలిచివేస్తోంది: మురళీ మోహన్



హైదరాబాద్: టీడీపీ అధినేత చంద్రబాబును జైల్లో పెట్టడం తెలుగువారందరినీ కలిచివేస్తోందని టీడీపీ మాజీ ఎంపీ, సినీనటుడు మురళీ మోహన్ అన్నారు. మాదాపూర్‌లో ఓ హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన వ్యక్తిని జైల్లో పెట్టడం సరికాదన్నారు. ఈ కేసుల నుంచి మచ్చలేని నాయకుడిగా ఆయన బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

అందరి అభిమాన నాయకుడు చంద్రబాబు జైల్లో ఉండటం చూస్తుంటే చాలా బాధగా ఉందన్నారు. హైదరాబాద్, బెంగళూరు మాత్రమే కాదని, దేశ, విదేశాల్లోను చాలామంది ఈ అరెస్టుపై బాధపడుతున్నట్లు చెప్పారు. ఇప్పుడు గ్రహణం పట్టిందనుకోవాలని, చంద్రుడికి, సూర్యుడికి గ్రహణం పడుతుందని, కానీ ఆ గ్రహణం వీడిపోయాక అదే చంద్రుడు, సూర్యుడు దేదీప్యమానంగా వెలుగొందుతారని, ఇప్పుడు చంద్రబాబు కూడా అంతే అన్నారు. కచ్చితంగా ఆయన రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారన్నారు. ఆయన ఏదో తప్పు చేశాడని చెబుతూ, జైల్లో పెట్టామని భావిస్తున్నారని, కానీ ఎంత సింపతీ వస్తుందో అర్థం చేసుకోలేదన్నారు. ప్రజల నుంచి చంద్రబాబుకు అనుకూలంగా ఎంతో మద్దతు వస్తోందన్నారు. ఆయన అధికారంలోకి రావాలని అందరూ కోరుకుంటున్నారన్నారు.

## మార్చిలోనే ఎన్నికలు: జగన్

### 25 నుంచి డిసెంబర్ 31 వరకు బస్సుయాత్ర, ఫిబ్రవరిలో మేనిఫెస్టో

విజయవాడ: వచ్చే సంవత్సరం మార్చిలో అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధమవుదామని వైసీపీ నేతలకు ముఖ్యమంత్రి జగన్ పిలుపునిచ్చారు. వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని అన్నారు.

ఈ నెల 25 నుంచి డిసెంబర్ 31 వరకు బస్సు యాత్రను నిర్వహించనున్నట్టు ప్రకటించారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో బస్సు యాత్రలు కొనసాగుతాయని చెప్పారు. ప్రతి రోజు మూడు మీటింగ్ లు ఉంటాయని తెలిపారు. బస్సు యాత్ర బృందంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతలు ఉంటారని చెప్పారు. ఫిబ్రవరిలో ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తామని తెలిపారు. జనవరి 1 నుంచి పెన్షన్‌ను పెంచుతున్నామని ఇచ్చిన మాట ప్రకారం రూ. 3 వేల పెన్షన్ ఇస్తామని చెప్పారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై
# డిఫెన్సులో జగన్‌రెడ్డి?

- దేశ, విదేశాల్లో నిరసనలతో బెంబేలెత్తిన ముఖ్యమంత్రి
- తాను లండన్‌లో ఉన్నప్పుడు పోలీసులు అరెస్టు చేశారంటూ నాటకం
- అరెస్టు తప్పయితే దిద్దుబాటు చేసుకోవచ్చుకదా!
- చంద్రబాబుపై కక్ష లేదంటూ బూటకపు మాటలు



గత నెల రోజులుగా తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ దేశ, విదేశాల్లో భారీ ఎత్తున జరుగుతున్న నిరసన ప్రదర్శనలతో ముఖ్యమంత్ర జగన్ రెడ్డి మైండ్ బ్లాక్ అయినట్లుంది. ఈ అరెస్టుపై మొదటిసారిగా జగన్ రెడ్డి విజయవాడలో సోమవారం జరిగిన వైసీపీ విస్తృత సమావేశంలో స్పందించారు.

చంద్రబాబుపై తనకు కక్ష లేదని, తాను లండన్ పర్యటనలో ఉన్నప్పుడు పోలీసులు ఆయనను అరెస్టు చేశారని.. అసలు ఆ అరెస్టు గురించి తనకేమీ తెలియదన్నట్లు, ఆ పాపం తనది కాదన్నట్లు చెప్పే కపట ప్రయత్నం చేశారు జగన్‌రెడ్డి.

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నైజం తెలిసిన వారంతా ఆయన ఆడిన నాటకాన్ని చూసి విస్తుపోతున్నారు. నేను లండన్‌లో ఉన్నప్పుడు నాకు తెలియకుండా పోలీసులు చంద్రబాబును అరెస్టు చేశారని జగన్ అన్నారంటే..నిరసనల ప్రభావం ఆయనపై ఎంతగా పడిందో అర్థమౌతోందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

చంద్రబాబుపై జగన్‌రెడ్డికి కక్ష లేనప్పుడు ఎటువంటి ఆధారాలు లేకుండా పలు అక్రమ కేసులు బనాయించి ఏదో విధంగా చంద్రబాబును వీలైనంతకాలం జైల్లో ఉంచాలని ముఖ్యమంత్రి ఎందుకు నానాపాట్లు పడుతున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు అరెస్టు అయినప్పుడు పలు చోట్ల వైసీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నప్పుడు, పలువురు మంత్రులు, వైసీపీ నాయకులు స్థాయి మరచి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసినప్పుడు శునకానందాన్ని పొందిన జగన్‌రెడ్డి తనకు రాజకీయ కక్ష లేదనటం పచ్చి అబద్ధం కాదా?

రాష్ట్ర సీఐడీ, పోలీస్ లతోపాటు పలు ఇతర ప్రధాన వ్యవస్థలను తన అభీష్టానుసారంగా మేనేజ్‌చేస్తూ చంద్రబాబును రాజకీయంగా ఇబ్బందులు పెట్టటానికి నానా పాట్లు పడుతూ, రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలేసిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి.. చంద్రబాబు అరెస్టు కక్షసాధింపు చర్య కాదనటం, ఈ విషయంలో తనకు జరగనున్న రాజకీయ నష్టాన్ని కొంతమేర కైనా తగ్గించుకునే విఫల ప్రయత్నం మాత్రమేనని పరిశీలకుల అభిప్రాయం. ఏదేమైనా.. చంద్రబాబు అరెస్టుపై జగన్‌రెడ్డి వ్యాఖ్యలు కొంతమేరకు ఆయన డిఫెన్స్‌లో పడ్డాడనటానికి నిదర్శనమని వెల్లడౌతోంది.

## చంద్రబాబు బెయిల్, సీఐడీ కస్టడీ పిటిషన్లు కొట్టివేత
### స్కిల్ కేసులో ఏసీబీ కోర్టు తీర్పు



విజయవాడ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్, సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లను ఏసీబీ కోర్టు డిస్మిస్ చేసింది. చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు న్యాయ వాది ప్రమోద్‌కుమార్ దూబే... సీఐడీ తరఫున అదన పు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపిం చారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం పిటి షన్‌లను డిస్మిస్ చేసింది. చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 5వ తేదీన ఆయన తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. సీఐడీ తర పున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. మరికొన్ని వాదనలు వినిపిస్తానని పొన్న వోలు సుధాకర్‌రెడ్డి కోర్టును కోరడంతో కోర్టు అను మతించింది. ఈ క్రమంలో 6వ తేదీన మరికొన్ని అంశాలను ఆయన న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి.

ఆ తర్వాత సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్ పైనా వాదనలు జరిగాయి. ప్రభుత్వం తరఫున ఏఏజీ వాదనలు వినిపిస్తూ... బ్యాంకు ఖాతాల వివరాలు తెలుసుకోవాల్సి ఉందని... చంద్రబాబును కస్టడీకి ఇవ్వాలని కోరారు. అనంతరం చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే వాద నలు వినిపించారు. ఇప్పటికే ఒకసారి చంద్రబాబును పోలీసు కస్టడీకి ఇచ్చాం ‘ని... రెండోసారి ఇవ్వాల్సిన అవసరం లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇరువైపుల వాదనలు విన్న ఏసీబీ కోర్టు తీర్పును సోమవారానికి రిజర్వ్ చేసింది. తాజాగా రెండు పిటిషన్లను డిస్మిస్ చేస్తూ తీర్పు వెలువరించింది.









# పెత్తందారి జగన్, పేదల మధ్యే యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా బడుగు, బలహీన వర్గాలను దగా చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పారిశ్రామిక రాయితీలు దూరం చేసి ఆర్థికంగా ఎదగనీయకుండా తొక్కిపెట్టారు. ప్రశ్నించిన వందలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్ని హత్య చేశారు. వేల మందిపై దాడులకు పాల్పడ్డారు. తప్పుడు కేసులతో వేధింపులకు దిగారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అధికంగా ఉండే అమరావతి రాజధానిని ధ్వంసం చేశారు. ప్రభుత్వ సలహాదారులు, వైస్ ఛాన్సులర్లు, టీటీడీ, ఏపీఐఐసీ లాంటి రాష్ట్ర స్థాయి ఉన్నత సంస్థలకు ఛైర్మన్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను నామమాత్రం చేసి, సామాజిక న్యాయానికి గొంతు కోశారు. నాశిరకమైన మద్యం పోసి నాలుగున్నరేళ్లలో 20వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదల ప్రాణాలు తీశారు. కల్తీ మద్యం వల్ల లక్షలాది మంది పేదల ఆరోగ్యం దెబ్బతిన్నది. ఈ ద్రోహం కప్పిపుచ్చుకోవడానికి సురక్ష పేరుతో కపట నాటకానికి తెరలేపాడు. మద్యం రేట్లు పెంచి పేదల సంపాదనలో అధిక భాగం తాడేపల్లి ప్యాలెస్ దోచుకుంటోంది.

ఉచిత ఇసుక రద్దు చేసి 125 కుల వృత్తులు వ్యాపారాలను దెబ్బతీవారు. 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టారు. డీజిల్, పెట్రోల్ ధరలు, గ్రీన్ ట్యాక్స్ పెంచి లక్షలాది ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల ఉపాధిని దెబ్బతీశారు. చంద్రన్న బీమా రద్దు చేసి పేదల కుటుంబాలకు ద్రోహం చేశారు. రూ.5కే కడుపు నిండా అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను రద్దు చేసి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లోని పేదలల కడుపుకొట్టారు. పెళ్లి కానుకలు, సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ కానుకలు రద్దు చేశారు. నిరుద్యోగ భృతి రద్దు చేసి పేద యువతకు నమ్మక ద్రోహం చేశారు. ఆశావర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, కాంట్రాక్టు కార్మికులకు ద్రోహం చేస్తున్నారు.

### సంక్షేమంలోనూ మోసమే

- 2018-19లో టీడీపీ మొత్తం బడ్జెట్: రూ.1.91 లక్షల కోట్లు

  సంక్షేమానికి ఖర్చు: రూ.34,785 కోట్లు. మొత్తం బడ్జెట్లో చంద్రన్న ప్రభుత్వం సంక్షేమానికి 18.21 శాతం ఖర్చు చేసింది.
- 2022-23లో వైసీపీ మొత్తం బడ్జెట్: రూ.2.56 లక్షల కోట్లు

  సంక్షేమానికి ఖర్చు: రూ.31,500 కోట్లు. మొత్తం బడ్జెట్లో జగన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమానికి ఖర్చు చేసింది కేవలం 16.20 శాతం మాత్రమే.
- జగన్‌రెడ్డి గడచిననాలుగేళ్లలో రూ.9,39,799 కోట్ల బడ్జెట్ ఖర్చు చేశాడు. అందులో సంక్షేమానికి చేసిన ఖర్చు బడ్జెట్ పత్రాలు, కాగ్ లెక్కలు, సీఎఫ్ఎంఎస్ సమాచారం ప్రకారం రూ.1,52,290కోట్లు మాత్రమే. అంటే మొత్తం బడ్జెట్లో 16.20శాతం మాత్రమే.
- చంద్రన్న ప్రభుత్వం ఐదేళ్లలో ఖర్చు చేసిన మొత్తం బడ్జెట్ రూ.7,08,623కోట్లు. మొత్తం బడ్జెట్లో సంక్షేమానికి 18.21 శాతం ఖర్చు చేశారు.
- చంద్రన్న ధరలు, పన్నులు పెంచకుండా,సంపద సృష్టించి(పట్టిసీమ, పెట్టుబడులు రూ.5 లక్షల కోట్లు ఆకర్షించి) జగన్‌రెడ్డి కన్నా అదనంగా సంక్షేమానికి ఖర్చు పెట్టారు.
- జగన్‌రెడ్డి రూ.7లక్షల కోట్లు అప్పు చేశాడు. ఛార్జీలు, పన్నులు పెంచి లక్షల కోట్లు ప్రజలపై భారం వేశాడు. సంక్షేమానికి కోతలు పెట్టాడు. ఉద్యోగులకు రూ.16వేల కోట్ల బకాయిలు పెట్టారు. రైతులకు ధాన్యం బిల్లులు ఇవ్వకుండా వేధిస్తున్నారు.

### నవరత్నాలు కాదు నవ మోసాలు :

1. రైతు భరోసా: రూ.50వేలు ఇస్తానని హామీ ఇచ్చి.. రూ.37,500కు కుదించారు. రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాలు రద్దు చేసి రూ.2 లక్షలు నష్టం చేశారు.
2. అమ్మఒడి: అమ్మఒడికి రూ.13వేలు ఇచ్చి నాన్న బుడ్డిలో రూ.70 వేలు కొట్టేస్తున్నారు. ఎంటీఎఫ్, ఆర్‌టీఎఫ్ స్కాలర్ షిప్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి పథకాలను రద్దు చేశారు.
3. పెన్షన్లు: అప్పటివరకు ఉన్న పెన్షన్‌ను చంద్రన్న రూ.1800 పెంచగా, జగన్‌రెడ్డి రూ.750 మాత్రమే పెంచారు. అధికారంలోకి వస్తే రూ.3 వేల పెన్షన్ హామీపై మాట తప్పారు. ఏటా పెంపు హామీపై మడమ తిప్పారు.
4. పేదలందరికీ ఇళ్లు: సెంటు పట్టా పేరుతో పేదల్ని అప్పుల పాలు చేశారు. భూమి కొనుగోలులో రూ.7వేల కోట్లు వైసీపీ నేతలు మింగేశారు. ఓటీఎస్ పేరుతో ఒక్కొక్కరి నుండి రూ.10వేల నుండి రూ.40 వేల చొప్పున బలవంతంగా వసూల్ చేశారు.
5. ఫీజు రీయింబర్స్ మెంట్: చంద్రన్న 16 లక్షల మందికి ఇచ్చారు. జగన్ రెడ్డి 6 లక్షల మందికి కోత కోశారు. చంద్రన్న ఒకే విడతలో ఇస్తే.. జగన్ రెడ్డి నాలుగు విడతలతో మోసం చేస్తున్నారు.
6. మద్య నిషేధం: లక్ష కోట్లకు పైగా మద్యం అమ్మి పేదలను కొల్లగొట్టారు. ఇందులో రూ.38 వేల కోట్లు జగన్ రెడ్డి కమీషన్లుగా దండుకున్నారు. మద్య నిషేధంపై మాట తప్పి మహిళల మాంగల్యాలను తెంచుతున్నారు.
7. జలయజ్ఞం: కృష్ణా గోదావరి జలాలపై హక్కుల్ని కేంద్రానికి, తుంగభద్రపై హక్కుల్ని కర్ణాటకకు తాకట్టు పెట్టారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరాన్ని దెబ్బతీసి నదుల అనుసంధానానికి గండికొట్టారు.
8. ఆరోగ్య శ్రీ: రూ.750 కోట్ల బకాయిలు చెల్లించనందున ఆరోగ్యశ్రీలో రోగులను చేర్చుకోవడం లేదు. 104, 108 అంబులెన్సులు అక్కరకు రాని చుట్టాలయ్యాయి.
9. ఆసరా: ఆసరా పేరుతో టోకరా వేశారు. ఇంకా రూ.15 వేల కోట్లు బకాయి పెట్టారు. రూ.27 వేల కోట్ల బకాయిలకు గానూ ఇచ్చింది రూ.12 వేల కోట్లు మాత్రమే. చంద్రన్న పాలనలో డ్వాక్రా రుణ మాఫీ, పసుపుకుంకుమ ద్వారా ఒక్కో మహిళకు రూ.20వేల వరకు లబ్ది పొందారు. 45 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పెన్షన్ ఇచ్చి ఉంటే రూ.1.80 లక్షల చొప్పున లబ్ధి కలిగేది. హామీకి తిలోదకాలిచ్చి రూ.75వేలు అంటూ ఒక్కో మహిళకు రూ.1.05 లక్షలు ఎగ్గొట్టారు.

### వాహన మిత్ర - కేస్‌స్టడీ

| వాహన మిత్ర ద్వారా ఏటా ఇస్తున్నది : రూ.10.000 | | | |
|---|---|---|---|
| | పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల భారంతో ఏడాదికి | : | రూ. 25.000 |
| | పోలీస్ & ఆర్‌టీవో అధికారుల జరిమానాలు | : | రూ. 10.000 |
| | పెరిగిన మద్యం ధరలవల్ల | : | రూ. 45.000 |
| | పెటిమెంట్, బ్రేక్ సర్వీసు మరియు గ్రీన్ ట్యాక్స్ | : | రూ. 5.000 |
| | గుంతల రోడ్ల వల్ల పెరిగిన రిపేర్ల ఖర్చు | : | రూ. 15.000 |
| | మొత్తం | : | రూ.1.00.000 |

పేదల పేరుతో రూ.7 లక్షల కోట్లు అప్పు తెచ్చారు. సంక్షేమానికి రూ.2లక్షల కోట్లు పోగా మిగిలిన రూ.5 లక్షల కోట్లు ఏమయ్యాయి.? పన్నుల పెంపు, ఛార్జీల పెంపు, అప్పుల పెంపుతో ఒక్కో కుటుంబంపై రూ.4 లక్షలు భారం వేశారు. జగన్‌రెడ్డి ఇచ్చేది గోరంత, కొట్టేసేది కొండంత.

### టీడీపీ సంక్షేమం పేదల్ని సొంత కాళ్లపై నిలబెట్టింది.. జగన్ రెడ్డి పేదల్ని బిచ్చగాళ్లని చేశాడు:

- టీడీపీ హయాంలో ప్రతి వ్యక్తి కూడా సొంత కాళ్లపై నిలబడేలా సంక్షేమ పథకాలను అమలు చేశాం.

ఉదా: డ్రైవర్లకు ఇన్నోవా కారు ఇచ్చి, యజమానిని చేశారు.

- కానీ జగన్ రెడ్డి.. డ్రైవర్లకు రూ.10వేలు ఇస్తూ పెట్రోల్, డీజిల్ ధరలు, మద్యం ధరలు, పోలీస్ జరిమానాలు, పన్నులతో ఏటా రూ.లక్ష లాక్కుంటున్నాడు.
- కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి రుణాలిచ్చి.. వ్యాపార వేత్తల్ని చేశాం.
- కానీ నేడు రుణాలు రద్దు చేసి, పేదలు పేదలుగానే ఉండాలనేలా వ్యవహరిస్తున్నాడు.
- ఒక్కో తల్లికి రూ.13వేలు ఇస్తూ.. మద్యం ధరలను ఇష్టానుసారంగా పెంచి అమ్మ ఒడి ద్వారా ఇచ్చే సొమ్మును నాన్న బుడ్డిలో లాక్కుంటున్నారు.

### డ్రైవర్‌కు ఇచ్చేది రూ.10వేలు... గుంజుకుంటున్నది రూ.లక్ష

**తన అవలక్షణాలను ఎదుటి వారికి అంటగట్టడం జగన్ నైజం :**

మోసాలు.. వెన్నుపోట్లు.. వంచనలు.. అబద్ధాలకు నిలువెత్తు రూపం జగన్ రెడ్డి. తన అవలక్షణాలను ఎదుటి వారికి అంటగట్టడం జగన్ రెడ్డి నైజం. నవరత్నాల పేరుతో నవమోసాలకు పాల్పడ్డాడు. బాబాయిపై గొడ్డలివేటు వేయించి నారాసుర రక్త చరిత్ర అని తన సాక్షిలో అబద్ధాలు రాయించాడు. ఎన్టీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం చెల్లికి కూడా తండ్రి ఆస్తిలో సగం ఇవ్వకుండా వంచన చేస్తున్నాడు.

వైనాట్ 175 కాదు. వై నాట్ పులివెందుల అని ప్రజలు అంటున్నారు. టీడీపీ జనసేన పొత్తు అంటే భయం లేకపోతే ప్యాకేజీ అంటూ పవన్‌పై నిత్యం అబద్ధాలు ప్రచారం చేస్తూ ఎందుకు రెచ్చగొట్టే కుట్ర చేస్తున్నారు. ఈ సారి జగన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని వైసీపీకి చెందిన డీఎల్ రవీంద్రారెడ్డి చెబుతున్నారు.

వేలాది దేవాలయాలను విధ్వంసం చేసి.. తిరుమలలో అపచారాలు చేస్తున్న జగన్ రెడ్డికి దేవుడి ఆశీస్సులు ఎలా ఉంటాయి. చర్చిలు, మసీదుల భూముల్ని కబ్జా చేస్తున్న జగన్ రెడ్డికి రాం..రహీం..క్రీస్తు శాపాలే గానీ ఆశీస్సులు ఉండవు.

పేదలు జగన్ రెడ్డిని ఇక భరించలేరు. ల్యాండ్-శాండ్-వైన్-మైన్ మాఫియాలకే జగన్ రెడ్డి కావాలి కానీ పేదలకు కాదు. పేదల పెన్నిధి చంద్రన్నేనని పేదలు వారి అనుభవంలో గుర్తించారు. జగన్ రెడ్డిని మించిన పెత్తందారు.. పేదల ద్రోహి ఎవరూ లేరని పేదలు గుర్తించారు. జగన్ రెడ్డి లక్షల కోట్ల దోపిడీపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు క్లాస్ వార్ చేస్తున్నారు.

**- కింజరాపు అచ్చెన్నాయుడు**
**టీడీపీ ఏపీ అధ్యక్షుడు**

# జగన్‌కు రెండో ఛాన్సా! నాశనమే: సోమిరెడ్డి

- అన్ని రకాల ధరలు, ఛార్జీలు పెంచినందుకా?
- రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపినందుకా?
- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి



అమరావతి, చైతన్యరథం: రాష్ట్ర ప్రజలు భారతదేశ పౌరుల్లా జీవించేందుకు అవసరమైన హక్కుల కోసం పోరాడే దుర్గతి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కల్పించాడని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.మీ బిడ్డను..మీ అన్నను.. మీ తమ్ముడిని.. రాష్ట్రానికి తన అవసరం ఉందని జగన్ చెప్పుకుంటున్నాడు కానీ ప్రజలు చెప్పడంలేదని అన్నారు. తాను పేదల పక్కన ఉన్నానని జగన్ చెప్పుకుంటున్నాడని, వాస్తవానికి ఆయన పక్కన ఉంది వేలకోట్లతో లిక్కర్...ఇసుక వ్యాపారం చేసేవారు.. వేలకోట్ల విలువైన కాంట్రాక్టులుకొట్టేసే కాంట్రాక్టర్లు...అదానీలు..పరిమల్ నత్వానీలు ఉన్నారని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు జగన్ పక్కన ఉన్నారనే అధికా రంలోకి వచ్చీరాగానే టీడీపీ ప్రభుత్వం వారి సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన కార్పొరేషన్ల..పథకాలు అన్నీరద్దు చేశాడని విమర్శించారు. టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం మీడియాతో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ "విజయవాడలో జరిగిన వైసీపీ జనరల్ బాడీ సమావేశంలో జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ...వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్ర రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి) అనే దానిపై చాలా చెప్పుకొచ్చారు.పేదలు ఒక పక్క.. పెత్తందారులు ఒకపక్క ఉన్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లోని పేదలకు తానే ప్రతినిధినని ఆయన చెప్పు కున్నారు. వేలకోట్లతో లిక్కర్, ఇసుక వ్యాపారం చేస్తూ, వేలకోట్ల కాంట్రాక్టులు పొందే తన కుడి, ఎడమ ఉండే కాంట్రాక్టర్లు, అదానీలు, మెగా సంస్థలు, పరిమల్ నత్వానీ లాంటి వారంతా జగన్ రెడ్డి పక్క అందులో ఎలాంటి సందేహం లేదు. 80శాతం మంది ప్రజలకు బటన్ నొక్కాను అంటున్న జగన్ రెడ్డి ఆ పనిచేశాడో లేదో తెలియదుగానీ..రాష్ట్రంలోని 100శాతం కుటుంబాలపై భారీ స్థాయిలో భారాలు వేశాడు.

విద్యుత్ ఛార్జీలు పెంచాడు.. నిత్యావసరాల ధరలు పెంచాడు.. కర్ణాటక కంటే రూ.12లు డీజిల్ ధర, 10 రూపాయల పెట్రోల్ ధర పెంచాడు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్,అరాచక ఆంధ్రప్రదేశ్‌గా మార్చాడు కాబట్టి.. మరలా ఈ రాష్ట్రానికి తానే ముఖ్యమంత్రి కావాలంటున్నాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అందరూ తనపక్కనున్నారనేనా.. అధికారంలోకి వచ్చీరాగానే ఆయా వర్గాల కోసం టీడీపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కార్పొరేషన్లన్నింటినీ ఎత్తేశాడు. టీడీపీ ప్రభుత్వం రూ.200లు ఉన్న పింఛన్‌ను రూ.2 వేలు చేసింది. జగన్‌రెడ్డి మాదిరిగా ఐదేళ్లు పూర్తయ్యే ముందు రూ.3వేలు చేయలా! అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3వేలు పింఛన్ ఇస్తానన్న వ్యక్తి.. ఇప్పుడు 2024 జనవరిలో పింఛన్ రూ.3వేలు చేస్తానంటున్నాడు. ఇలా చేసినందుకు మరలా తానే రాష్ట్రానికి కావాలనుకుంటున్నాడు.

తన అవినీతి, అక్రమాలు, దోపిడీని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలు, ప్రజాస్వామ్యవాదుల్ని పోలీసుల సాయంతో కర్కశంగా అణచివేస్తున్నాడు కాబట్టి... మరలా జగనే రాష్ట్రానికి కావాలి. ప్రతిపక్షనేత రూ.6లక్షలకోట్ల అవినీతి చేశాడని ఎన్నికలకు ముందు చెప్పి.. ఇప్పుడు రూ.27కోట్లకు దిగి,అక్రమకేసులతో ఆయన్ని జైలుకు పంపాడు కాబట్టి.. మరలా జగనే ఈ రాష్ట్రానికి కావాలి. రాష్ట్రంలోని ప్రతి రైతు తలసరి అప్పు దేశంలోని రైతులందరికంటే ఎక్కువ ఉండేలా చేసినందుకు మరలా జగనే రాష్ట్రానికి కావాలి.

రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ 1 స్థానంలో నిలిపినందుకు.. రూ.10 లక్షల90వేలకోట్ల అప్పు చేసినందుకు... మరలా రాష్ట్రానికి జగన్ కావాలి. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడినప్పటినుంచీ ఎన్నడైనా ఇంత అరాచకం..అక్రమాలు..అవినీతి జరిగాయా?సంక్షేమం అనేది రాష్ట్రంలో ఎప్పటినుంచో అమలవుతోంది. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అందించిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. ఆయన తర్వాత ఎందరో ముఖ్యమంత్రులు అమలుచేసిన పథకాలు అన్నీ ఆపేసి, మొత్తం తానే చేశానని జగన్ లాగా ఎవరూ చేయలేదు.. చెప్పుకోలేదు. రాజశేఖర్‌రెడ్డి పథకాలను చంద్రబాబు ఆపలేదు. చంద్రబాబు అమలుచేసిన అనేక గొప్ప పథకాల్ని జగన్ ఆపేశాడు. వ్యవసాయరంగంలో కేంద్రప్రభుత్వం అమలుచేసే అనేక పథకాల్ని నిర్దాక్షిణ్యంగా ఆపేశాడు. టీడీపీ ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి రూ.63వేల కోట్లు ఖర్చుచేస్తే, జగన్ రూ.20వేలకోట్లు కూడా ఖర్చుచేయలేదు. మొత్తంగా వ్యవసాయ, సాగునీటి రంగాల్నే ముంచేశాడు. అలాంటి వ్యక్తి.. మీ బిడ్డను.. మీ అన్నను.. మీ తమ్ముడిని.. నా అవసరం రాష్ట్రానికి ఉంది అని తనకు తానే చెప్పుకుంటున్నాడు.రాష్ట్రంలో దురదృష్టకరమైన పరిపాలన నడుస్తోంది. అన్నపూర్ణ లాంటి రాష్ట్రాన్ని అరాచకాంధ్రప్రదేశ్‌గా మార్చాడు. కల్తీ మద్యం తాగిస్తూ రాష్ట్రంలో మరణ మృదంగం మోగిస్తున్నాడు. ఈ విషయం మేం చెప్పడం కాదు., దేశాన్ని పరిపాలించే బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలే చెబుతోంది. రాష్ట్రంలో జరిగే మద్యం అమ్మకాలపై సీబీఐ విచారణ కోరుతోంది. మేం కూడా అదే డిమాండ్ చేస్తున్నాం. ఈడీ.. సీబీఐ ఏపీవైపు కన్నేయాలని కోరుతున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇతర రాష్ట్ర పౌరుల్లా (భారతదేశ పౌరుల్లా) జీవించే హక్కుల కోసం పోరాడాల్సిన దుర్గతి పట్టింది. ఇది నిజంగా దురదృష్ట కరం కాదా?" అని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జగన్‌రెడ్డి ప్రచార పిచ్చికి రూ.500 కోట్ల ప్రజల సొమ్ము తగలేసిన ఏపీడీసీ

- ప్రభుత్వ సంస్థ ఏపీడీసీని వైసీపీ రాజకీయ అవసరాలు, తన ప్రచారం కోసం జగన్‌రెడ్డి దుర్వినియోగం చేస్తున్నాడు
- ప్రభుత్వానికి బయట సాక్షి మీడియా.. లోపల ఏపీ డిజిటల్ కార్పొరేషన్ అనేలా పరిస్థితి తయారైంది
- సదరు కార్పొరేషన్ పేరుకే ప్రభుత్వ సంస్థ.. చేసేదంతా జగన్‌రెడ్డి భజనే
- కార్పొరేషన్ ఉద్యోగులంతా వైసీపీ సోషల్ మీడియా సిబ్బందే
- యూట్యూబ్, గూగుల్‌తో పాటు ప్రైవేట్ వెబ్ సైట్లకు ప్రభుత్వ సొమ్ము చెల్లిస్తూ జగన్‌రెడ్డిని కీర్తించే ప్రకటనలు
- టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ విమర్శలు




అమరావతి: జగన్‌రెడ్డి ఈ నాలుగు న్నరేళ్లలో రూ.500 కోట్ల జనం సొమ్ముని తన ప్రచారపిచ్చికి తగలేశాడని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ విమర్శించారు. ప్రజల సొమ్ము వారికి తెలియకుండానే ఎంత చాకచక్యంగా ఈ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందో రాష్ట్రమంతా తెలియాలన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీ డీసీ (ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్) పేరుతో అక్షరాలా నాలుగున్నరేళ్లలో వైసీపీ సర్కార్ రూ.500కోట్ల ప్రజాధనాన్ని ప్రచార మోజుకి తగలేసిందన్నారు. ప్రజల సొమ్ముని నిస్సిగ్గుగా తన ప్రచారం కోసం వాడుకోవడం ఈ సో కాల్డ్ ముఖ్యమంత్రికే సాధ్యమైందని విమర్శించారు.

## వైసీపీ సోషల్ మీడియా సిబ్బందే.. ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఉద్యోగులు

వైసీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో కేవలం అభ్యంతరకర ప్రకటనల కోసమే రూ.500కోట్ల ప్రజల సొమ్ముని తగలేసింది. దీన్ని ప్రజలు.. ప్రతిపక్షాలన్నీ స్కాం అంటుంటే.. ప్రభుత్వమేమో ముద్దుగా స్కీమ్ అంటోంది. టీడీపీ ప్రభుత్వం గతంలో వివిధ ప్రభుత్వ శాఖలకు ఆయా శాఖలకు సంబంధించిన అంశాల కంటెంట్ తయారీ కోసం కంటెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. సదరు కార్పొరేషన్ కంటెంట్ తయారు చేసి శాఖలకు ఇచ్చినందుకు గాను వాటి నుంచి నిర్ణీత రుసుముని వసూలు చేసేది. జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే అలాంటి కార్పొరేషన్‌ను ఏపీ డిజిటల్ కార్పొరేషన్ గా మార్చారు. ఇలా మార్చాలంటే కేబినెట్ అనుమతి తీసుకోవాలి. కానీ అదేమీ జరగలేదని మాకున్న సమాచారాన్ని బట్టీ తెలుస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు పెంపొందించేందుకు నాడు టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌ను వైసీపీ ప్రభుత్వం తమ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలకు పునరావాస కేంద్రంగా మార్చింది. దాదాపు 125 మంది వైసీపీ వారిని డిజిటల్ కార్పొరేషన్లో నియమించారు. ఎలాంటి నిబంధనలు లేకుండా, రాతపరీక్షలు నిర్వహించకుండా వారిని నియమించేసుకున్నారు. ఇలా నియమించినవారిలో ఎక్కువ మంది కరుడుగట్టిన జగన్‌రెడ్డి వీరాభిమానులే. గతంలో టీడీపీ యువనేత లోకేశ్‌పై పనిగట్టుకొని విష్మప్రచారం చేసిన ఇంటూరి రవికిరణ్ వాళ్లల్లో ఒకరు. ఏపీ డిజిటల్ కార్పొరేషన్లో పనిచేసే చాలా మంది వైసీపీ సోషల్ మీడియాలో కూడా కీలక స్థానాల్లో ఉన్నారు. వీళ్లందరితో పాటు.. ఐ డ్రీమ్ అనే యూ ట్యూబ్ కంటెంట్ ఛానల్ యజమానిని నేరుగా ఏపీ డిజిటల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్/ఛైర్మన్‌గా నియమించారు. డిజిటల్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ కార్యకలాపాల ముసుగులో అధికారపార్టీ తనకార్యకలాపాలు చక్కబెట్టుకుంటోందని విజయ్‌కుమార్ ఆరోపించారు.

## ప్రభుత్వానికి బయట సాక్షి మీడియా.. లోపల ఏపీ డిజిటల్ కార్పొరేషన్

ప్రభుత్వ సొమ్ముని ప్రైవేట్ వెబ్‌సైట్స్‌కి ధారాదత్తం చేస్తూ విచ్చలవిడిగా ఏపీ డిజిటల్ కార్పొరేషన్ పేరుతో ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఆ ప్రకటనల నిండా జగన్‌రెడ్డి భజన.. వైసీపీ ప్రభుత్వ గొప్పలు తప్ప ప్రజలకు ఉపయోగపడే సమాచారం ఎక్కడా మచ్చుకైనా కనిపించదు. ప్రభుత్వానికి మద్దతుగా బయట సాక్షి మీడియా ఏ స్థాయిలో ఊదరగొట్టే ప్రచారం చేస్తోందో చెప్పాల్సిన పనిలేదు. జగన్‌రెడ్డి అవినీతి మీడియాను కూడా తలదన్నేలా ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ప్రభుత్వం లోపలుండి పనిచేస్తోంది. ఖర్చు ప్రభుత్వ లెక్కల్లో జమ అవుతుంటే.. ఆదాయం మాత్రం సాక్షి సంస్థకు చేరుతోంది. ప్రభుత్వ కార్యక్రమాలు.. పార్టీ కార్యక్రమాలు అనే వ్యత్యాసం లేకుండా జగన్‌రెడ్డిని పొగడటమే ధ్యేయంగా కార్యకలాపాలు సాగిస్తోంది. వైసీపీ సోషల్ మీడియా సిబ్బందిని... ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఉద్యోగులుగా నియమించినట్టే, జగన్‌రెడ్డి సాక్షి మీడియా సిబ్బందిని.. కొందరుపై స్థాయి ఉద్యోగుల్ని సమాచార, పౌరసంబంధాల (ఐ అండ్ పీఆర్) విభాగంలో నియమించారని విజయ్‌కుమార్ విమర్శించారు.

## నాలుగున్నరేళ్లలో జరిగిన రూ.500 కోట్ల స్కాం వివరాలు...

పేరుకే ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ప్రభుత్వ సంస్థ. లోపల జరిగేది మొత్తం ముఖ్యమంత్రి భజనే. తాము ప్రజలకు.. ప్రభుత్వానికి మధ్య వారధిలాంటి వాళ్లం.. ప్రభుత్వానికి ప్రచారం చేయడమే తమ పని అని డిజిటల్ కార్పొరేషన్ బహిరంగంగానే చెబుతోంది. ముఖ్యమంత్రిని పొగడటం.. కీర్తించడం.. అంతిమంగా ఆయన సేవలో తరించడం.. ఇదీ ఏపీ డిజిటల్ కార్పొరేషన్ సిద్ధాంతం. డిజిటల్ కార్పొరేషన్ ప్రసార మాధ్యమాలతో పాటు... వివిధ ఆన్ లైన్ సంస్థలకు ఇచ్చే ప్రకటనల వివరాలు పరిశీలిస్తే ఇచ్చిన ప్రకటనలే మళ్లీ మళ్లీ ఇవ్వడం.. చెప్పిందే పదేపదే చెప్పి జనం చెవులకు చిల్లులు పెట్టడం. ఆన్‌లైన్ మాధ్యమమైన గూగుల్‌లో ఒకే ప్రకటనను ఏపీ డిజిటల్ కార్పొరేషన్ 10లక్షల సార్లు ప్రసారం చేయించింది. కొన్ని ప్రకటనల్ని 12లక్షలసార్లకు పైగా ప్రజెంట్ చేయించింది. గూగుల్‌లో ఇచ్చే ప్రకటనలకు ఎవరైనా సొమ్ము చెల్లించాల్సిందే. ప్రకటనను గూగుల్‌లో డిస్ ప్లే వేసినందుకే కాకుండా...ఆ ప్రకటనను ఎవరైనా క్లిక్ చేసినా..చూసేందుకు ప్రయత్నించినా మరలా కొంత అదనంగా చెల్లించాలి.

అలానే పాపులర్ యూట్యూబ్ ఛానెల్స్ యాజమాన్యాలతో మాట్లాడి తమ కార్పొరేషన్ ద్వారా వచ్చే ప్రకటనల్ని ఆయా ఛానెళ్లలో ప్రసారం చేస్తే అద నంగా చెల్లించేటట్లు మాట్లాడుకున్నారు. తాము ఇచ్చే ప్రకటనలు ఆ ఛానెళ్లలో మూవ్ కాకుండా.. స్క్రీన్‌పై కదలకుండా ఉంచాలని నిబంధన పెట్టిమరీ ప్రకటనలు ఇస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే కార్పొరేషన్లకు ఖర్చుతోపాటు ఆదాయం కూడా ఉంటుంది. కానీ ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌కు వచ్చే ఆదాయం సున్నా.. ఖర్చు మాత్రం అధికమని విజయ్‌కుమార్ చెప్పారు.

## డిజిటల్ కార్పొరేషన్ ప్రకటనలు... ఐ ప్యాక్ ప్రకటనల్లోని సమాచారం సేమ్ టూ సేమ్

ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ప్రభుత్వం, ముఖ్యమంత్రిని కీర్తిస్తూ గూగుల్‌కు ప్రకటనలు ఇచ్చినట్టే.. వైసీపీ కోసం పనిచేస్తున్న ఐ ప్యాక్ సంస్థ కూడా ఆ పార్టీ ప్రచార ప్రకటనలు కొన్ని గూగుల్‌కు ఇస్తోంది. కానీ డిజిటల్ కార్పొరేషన్ ఇచ్చే ప్రకటనల్లోని సమాచారం.. ఐప్యాక్‌సంస్థ వైసీపీ తరుపున ఇచ్చే ప్రకటనల్లోని సమాచారం ఒకేలా ఉండటమే ఇక్కడ కీలకాంశం. ఐ ప్యాక్ సంస్థ వైసీపీ కోసం గూగుల్‌కు ఇచ్చిన ప్రకట నల్లో దాదాపు 5నుంచి 6వేల వరకు అంశాల్లోని సమాచారం ఒకేలా ఉంది. ఇదే అంశాన్ని గూగుల్ కూడా గమనించి.. డిజిటల్ కార్పొరేషన్ అనేది ప్రభుత్వ సంస్థ అయితే.. అది రాజకీయ పార్టీల మాదిరి పొలిటికల్ యాడ్స్ ఇవ్వడమేంటి అనే సందేహం వెలిబుచ్చింది. గూగుల్ సంస్థ లేవనెత్తిన సందేహాలకు ఏపీ డిజిటల్ కార్పొరేషన్ సరైన సమాధానం ఇవ్వలేకపోయింది. దాంతో గూగుల్ మీరు ఇచ్చే ప్రకటనలు ప్రసారం చేయబోమని, నిలిపివేస్తామని డిజిటల్ కార్పొరేషన్‌ను హెచ్చరించింది. ఈ విధంగా ప్రభుత్వ సంస్థ ముసుగులో ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఈ నాలుగున్నరేళ్లలో దాదాపు రూ. 500కోట్ల వరకు ప్రజల సొమ్ముని జగన్‌రెడ్డి పబ్లిసిటీ పిచ్చికోసం తగలేసిందని విజయ్ కుమార్ వెల్లడించారు.

కాగితాలకే పరిమితమైన డిజిటల్ లైబ్రరీలు... ఇదిలా ఉంటే వైసీపీ ప్రభుత్వం 2021లో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10వేల వరకు వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీలు పెడుతున్నట్టు ప్రకటించింది. డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు కోసం రూ.750కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనావేసి,దానిలో సగంసొమ్ము విడుదల కూడా చేశారు. కానీ కడపలో ఏర్పాటుచేసిన మోడల్ సెంటర్ తప్ప, రాష్ట్రంలో ఎక్కడా డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు కాలేదు. వాటికోసం ప్రభుత్వ ఖజానా నుంచి విడుదల చేసిన సొమ్ము ఎటుపోయిందో తెలియదు. ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌అనే ప్రభుత్వసంస్థ జగన్‌రెడ్డి కోసం పనిచేసే అతని సొంత మీడియా సంస్థలా, వైసీపీకి పనిచేసే బ్రాండ్ అంబాసిడర్లా తయారైంది అనడంలో ఎలాంటి సందేహం లేదని విజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# ఆ సినీ ప్రముఖులు రోజా చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి: అనిత

- ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి ఏం తెలుసునని మాట్లాడుతున్నారని నిలదీత
- పవన్ కల్యాణ్ భార్యను అన్నప్పుడు ఎందుకు స్పందించలేదని ప్రశ్న
- రాష్ట్రంలో మహిళలపై దాడులు జరిగినప్పుడు ఏం చేశారన్న వంగలపూడి అనిత

విశాఖపట్టణం: మంత్రి ఆర్కే రోజాపై తమ పార్టీ నేత బండారు సత్యనారాయణమూర్తి చేసిన వ్యాఖ్యల మీద పలువురు సినీ ప్రముఖులు స్పందించడంపై తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి ఏం తెలుసునని వారు మాట్లాడుతున్నారని నిలదీశారు. గతంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ భార్య రేణూదేశాయ్‌ను రోజా నీచంగా మాట్లాడినప్పుడు వీరెవరూ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రేణూదేశాయ్ సినీనటి కాదా అన్నారు. రోజా చరిత్ర ఏమిటో తెలుసుకొని మాట్లాడితే మంచిదని, లేదంటే ప్రజల నుంచి చీత్కారాలు తప్పవన్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు జరిగినప్పుడు ఇదే సినీ ప్రముఖులు ఎందుకు స్పందించలేదు అని అడిగారు. టీడీపీ, జనసేన నేతల కుటుంబ సభ్యులపై కూడా రోజా అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. రోజాపై బండారు చేసిన వ్యాఖ్యల మీద ఖుష్బూ, రమ్యకృష్ణ, రాధిక తదితరులు స్పందించిన విషయం తెలిసిందే.

## మద్యం ద్వారా రూ. 94వేల కోట్లు దోచుకున్న జగన్: అనిత

మద్యపాన నిషేధంపై ముఖ్యమంత్రి మాట తప్పారని.. మడమ తిప్పారని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ద్వారా జగన్ రూ.94 వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ప్రజల రక్త మాంసాన్ని మద్యం ద్వారా తింటున్నారని, నాసిరకం మద్యం ద్వారా ప్రాణాలు తీసుకుంటున్నారని, మద్యపాన నిషేధం అమలు చేసిన తర్వాతే.. ఓట్లు అడుగుతామని గతంలో జగన్ అన్నారని గుర్తు చేస్తూ ఆ దమ్ము జగన్‌కు ఉందా? అని అనిత సవాల్ చేశారు.



జగన్ మద్యం బ్రాండ్‌లు విషతుల్యం అని, లేబరేటరీలో నివేదికలు అవే చెబుతున్నాయన్నారు.

కల్తీ మద్యం తాగి కాలేయ, కిడ్నీ సమస్యలు వస్తున్నాయని, నాలుగేళ్లలో ఎన్నో పుస్తెలు తెగాయని అనిత ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం ద్వారా వచ్చే డబ్బులతో సంక్షేమం చేస్తున్నామని అంటారా? జగన్ చేసేవన్నీ వెధవ పనులని, ఇంటింటికీ డాక్టర్ పథకం ఒక బోగస్ అని, ఎంత మందికి మందులు ఇస్తున్నారు.. ఆసుపత్రుల పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఆడపిల్లపై అఘాత్యాలు పెరిగిపోవడానికి కారణం మద్యమేనన్నారు. సంవత్సరానికి రూ. 5 వేల కోట్లు జగన్ దోచేస్తున్నారని ఆరోపించారు. గడప గడపకు జగనన్న మద్యం పథకం పెడితేసరి.. కోడి, గుడ్డు మీద ఉన్న శ్రద్ధ... మద్యపాన నిషేధంపై మంత్రి గుడివాడ అమర్‌కు లేదన్నారు. మద్యపాన నిషేధం అమలు చేయనప్పుడు.. నవరత్నాలు స్టిక్కర్‌లో అది ఎందుకని అనిత ప్రశ్నించారు. జీతాలు రాక ప్రభుత్వ ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, చంద్రబాబు హయాంలో హ్యాపీ ఇండెక్స్ ఉంటే.. జగన్ హయాంలో స్ట్రెస్ ఇండెక్స్ ఉందని అనిత విమర్శించారు.

# సమష్టి కృషితోనే విజయం తథ్యం

- బాబుకు మద్దతుగా బెంగళూరులో టీడీపీ ఫోరం ఆధ్వర్యంలో సమర శంఖారావం
- సభకు భారీ హాజరైన నాయకులు, శ్రేణులు









బెంగుళూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గత నెల రోజుల నుంచి టీడీపీ శ్రేణులు దేశ, విదేశాల్లో అలుపెరగని పోరుబాట సాగిస్తునే ఉన్నారు. దీంతో పలువురు సామాన్యులు సైతం వారికి జత కలుస్తూనే ఉన్నారు. తాజాగా ఈ ఆదివారం బెంగళూరులోని మార్తాళ్లిలో బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు మద్దతుగా సమర శంఖారావం సభ నిర్వహించారు. ఈ సభకు టీడీపీ సీనియర్ నేతలు అయ్యన్నపాత్రుడు, కొల్లు రవీంద్ర, కాలువ శ్రీనివాసులు, బీద రవిచంద్ర, ఆర్. శ్రీనివాసులరెడ్డి తదితరులు హాజరై తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సభకు తెలుగుదేశంపార్టీ శ్రేణులతో పాటు కర్ణాటకలోని వివిధ జిల్లాల్లో ఉంటున్న 10 వేల మంది తెలుగువారు హాజరుకావడం విశేషం. స్థానిక ఎన్ టీఆర్ ప్యాలెస్‌లో నిర్వహించిన ఈ సభలో మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు ఇతర పార్టీ నేతలతో కలిసి సమర శంఖాన్ని పూరించారు. ఆధారాలు లేని కేసులో చంద్రబాబును అక్రమంగా ఇరికించి జగన్ రెడ్డి అండ్ కో పైశాచిక ఆనందం పొందుతున్నారని, చంద్రబాబుకు జైల్లో ఎటువంటి నష్టం జరిగినా తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టడిస్తాం తస్మాత్ జాగ్రత్త అని ఫోరం సభ్యులు హెచ్చరించారు. సమిష్టి కృషితోనే విజయం తథ్యమని, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకున్న వారు తమ ఓటు హక్కు వినియోగించుకుని 2024 ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు మాట్లాడుతూ... దోపిడీ వ్యవస్థకు జగన్ అధిపతి అని, యువతను దెబ్బతీయడమే జగన్ క్రిమినల్ ఆలోచన అని మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు దుయ్యబట్టారు. మచ్చలేని చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని, స్కిల్ డెవలెప్మెంట్ లో అవినీతి జరగలేదని సీమన్స్,




డిజైన్ టెక్ సంస్థలే చెప్పున్నాయని అయ్యన్న స్పష్టం చేశారు.

రాష్ట్రానికి ప్రపంచంలోనే గుర్తింపు తెచ్చిన వ్యక్తిని జైల్లో పెట్టినందుకు ప్రజలే స్వచ్ఛందంగా నిరసన తెలుపుతున్నారు. స్కిల్ డెవెలెప్మెంట్ పథకం మంచి పథకమని, మన రాష్ట్రం, దేశంలోనే కాదు.. ప్రపంచంలోనే ఒక మంచి సంస్థ సీమన్స్ అని విద్యార్థులు, నిరుద్యోగులకు ట్రైనింగ్ ఇవ్వడానికి రాష్ట్రానికి ఈ సంస్థను తీసుకొచ్చామని, స్కిల్ డేవెలెప్మెంట్ కు యువత వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తుంది. అందువల్లే తక్కువ ఖర్చుతో సీమన్స్ సంస్థ ద్వారా పేద యువతకు ట్రైనింగ్ ఇస్తే ఉద్యోగాలొస్తాయన్న ఉద్దేశంతో స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి లక్షలాది మందికి ఉపాధి కల్పించడం జరిగిందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

తండ్రి అధికారంతో వేలకోట్లు దోచుకున్న జగన్ ఒక గజదొంగ.. దాన్ని మేము గతంలోనే నిరూపించాం. గజదొంగకు తాళాలు ఇస్తే ఎలా ఉంటుందో జగన్ సీఎం కాకముందే చూపించారు. రూ.43 వేల కోట్ల ఆస్తులను సీబీఐ అటాచ్ చేసింది. ఈడీ ఛార్జ్ షీట్, సీబీఐ ఛార్జ్ షీట్లు 26 ఉన్నాయి..16 నెలలు జైల్లో ఉన్నాడు..గజదొంగకు ప్రజలకు మళ్లీ తాళాలు ఇచ్చారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి ఇప్పటి వరకు రూ.2.5 లక్షల కోట్లు ప్రజాధనం స్వాహా చేశాడు. ఈ గజదొంగ గ్యాంగ్ ఇసుక, మైన్స్, లిక్కర్ ద్వారా దోచుకుంటున్నారని కాలువ శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అవినీతి జరగలేదని సీమన్స్, డిజైన్ టెక్ స్పష్టంగా చెప్తోంది..కానీ జగన్ సీఐడీ, వాళ్ల మనుషులు ఒక ప్లాన్ ప్రకారమే చంద్రబాబును ఇరికించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎటువంటి అక్రమ కేసులనైనా న్యాయపరంగా ఎదుర్కొంటామని బీద రవిచంద్రయాదవ్ పేర్కొన్నారు.

బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులు చేపట్టిన సంఘీభావ సమర శంఖారావం సభను విజయవంతం చేయడానికి సభ్యులు పక్క ప్రణాళికతో ఏర్పట్లు నిర్వహించారు. బాబుకు మద్దతు తెలిపేందుకు కర్నాటకలోని తెలుగువారు సైతం భారీగా తరలిరావడంతో సభ అసాంతం ఉత్సాహంగా సాగింది. బాబుతో నేను సైతం... సైకో పోవాలి... సైకిల్ రావాలి అనే నినాదాలతో బెంగళూరులోని మార్తాళ్లిలోని సభా ప్రాంగణం మారుమ్రోగిపోయింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చింతకాయల అయ్యన్న పాత్రుడు, కొల్లు రవీంద్ర, పల్లె రఘునాథ్ రెడ్డి, కాలువ శ్రీనివాసులు, ఎన్. అమర్ నాథ్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, బీద రవిచంద్ర, యరపతినేని శ్రీనివాస రావు, ఉగ్ర నరసింహా రెడ్డి, పరిటాల శ్రీరామ్, భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, చింతమనేని ప్రభాకర్ యార్లగడ్డ వెంకట్రావు, చింతకాయల విజయ్ , తేజస్విని, కిమిడి నాగార్జున, వేమన సతీష్, శంకర్ యాదవ్, పార్థ సారధి, ప్రభాకర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు

### కువైట్‌లో తెలుగు ఎన్ఆర్ఐల ప్రత్యేక ప్రార్థనలు



కువైట్ : ఎన్ఆర్ఐ తెలుగుదేశం కువైట్, జనసేన కువైట్ సమ్యుక్త ఆధ్వర్యంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ... అక్రమ కేసుల నుంచి త్వరగా కడిగిన ముత్యం లాగా విడుదల కావాలని సర్వమత ప్రార్థనలు చేశారు. ఫర్వానియ ప్రాంతంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ముస్లిం ఆచారం ప్రకారం నమాజు చేసి తరువాత క్రిస్టియన్ ఆచారం ప్రకారం బైబిల్ లోని కొన్ని వాక్యాలను చదివి ప్రార్థనలు చేశారు. అనంతరం హిందూ ఆచారం ప్రకారం కలియుగ దైవం వెంకన్నను గోవింద నామాలతో కీర్తించి నారా చంద్రబాబు నాయుడు క్షేమంగా త్వరగా విడుదల కావాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కుదరవల్లి సుధాకర రావు, అక్కిలి నాగేంద్ర బాబు, మద్దిన ఈశ్వర్ నాయుడు, దుగ్గి శ్రీనివాస్, కొల్లి ఆంజనేయులు, మద్దిపట్ల శివ, నరేష్ పెంచల్ నాయుడు, సుంకేసుల అన్వర్, గాజులపల్లి సుబ్బా రెడ్డి, శివారెడ్డి, మహాసేన రాజేష్ రాపాక, సుబ్బరాజు, షేక్ రసూల్, ఖాదర్ వల్లి, గల్లా శ్రీనివాసులు, పూజుల శివ, మొదలగువారు, జనసేన నాయకులు రామచంద్ర నాయక్, పగడాల అంజన్ కుమార్ శివ తదితరులు పాల్గొన్నారు.

## డెట్రాయిట్‌లో కాంతితో క్రాంతి...
## పాల్గొన్న పలువురు ప్రవాసాంధ్రులు



డిట్రాయిట్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు డిట్రాయిట్‌లో ఉన్న ఎన్నారైలు 'కాంతితో క్రాంతి' కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబుకు మద్దతు తెలియజేశారు. చలిని సైతం లెక్కచేయకుండా దాదాపు 150 మందికిపైగా ఎన్నారైలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఎన్నారైలు క్యాండిల్ లైట్లతో సెల్‌ఫోన్ లైట్లతో పాల్గొని జగన్ ప్రభుత్వ దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు.




## బాబుకు మద్దతుగా ఢిల్లీకి లక్ష పోస్ట్ కార్డులు

### నేడు రాష్ట్రపతికి అందజేయనున్న టీడీపీ నేత అప్పలనాయుడు

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టను నిరసిస్తూ ఆ పార్టీ సీనియర్ నేత కలిశెట్టి అప్పలనాయుడు "లక్ష పోస్ట్ కార్డుల" ఉద్యమం చేపట్టారు. వివిధ వర్గాల నుంచి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ సంతకం చేసి, రాసిన పోస్ట్ కార్డులను టీడీపీ నేత కలిశెట్టి అప్పలనాయుడు ఢిల్లీకి తీసుకు వెళ్లారు. ఈ లేఖలో సేవ్ ఆంధ్రప్రదేశ్ , సేవ్ డెమోక్రసీ, చంద్రబాబును అక్రమ అరెస్టు గురించి పోస్టుకార్డులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు "లక్ష పోస్ట్ కార్డుల"ను ఏపీ ప్రజలు రాశారు. నేడు రాష్ట్రపతి కార్యాలయంలో లక్ష పోస్ట్ కార్డులను టీడీపీ నేత అప్పలనాయుడు అందజేయనున్నారు.

# తగ్గని జోరు.. ఆగని పోరు!

## రాష్ట్ర వ్యాప్తంగా 27వ రోజూ అలుపెరగని నిరసనలు - జగన్ రెడ్డి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని నినదించిన నేతలు









అమరావతి చైతన్యరథం: జగన్ రెడ్డి పాలనంతా కక్ష తీర్చుకోవడం, దాడులు చేయడం మాత్రమేనని రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నిరసనల్లో తెలుగుదేశం పార్టీ నేతలు మండిపడ్డారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో పైసా అవినీతి నిరూపించకుండా చంద్రబాబుపై కక్ష సాధింపులో భాగంగానే అరెస్టు చేశారు. రెండేళ్లుగా విచారణ సాగిస్తూ కూడా ఇప్పటికీ రూపాయి చంద్రబాబుకు చేరిందనడానికి ఆధారాలు చూపలేకపోతున్నారు. ఇంతకన్నా దిక్కుమాలిన పాలన ఇంకెక్కడైనా ఉంటుందని నేతలు ప్రశ్నించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ 'బాబుతో నేను' కార్యక్రమాన్ని 27వ రోజు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావడం తథ్యమని నేతలు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు అమరణ నిరాహార దీక్ష 2వ రోజు కొనసాగింది. పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. బత్తలపల్లిలో శివాలయం నుంచి పోట్లమర్రి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వరకు తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్, ఐటీడీపీ నేతలు పాదయాత్రగా వెళ్లారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం గుడిపల్లిలో మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు చౌదరి అధ్వర్యంలో చిత్రలింగేశ్వర స్వామి అలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం చేతులకు సంకెళ్లు వేసుకుని వినూత్న నిరసన తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలంలోని నాడు కోనాయపాలెంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేపట్టారు. గుడిమెట్ల గ్రామంలో ద్వారక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వినూత్న పద్దతిలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కడప ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బెస్త సాధికార కమిటీ కన్వీనర్ రాంప్రసాద్ అధ్వర్యంలో ఒంటిమిట్ట రామాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్ పాల్గొన్నారు. చీరాలలో యాదవ సామాజికవర్గం నాయకులు మెడలకు ఉరితాళ్ళు బిగించుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. నెల్లూరులో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అధ్వర్యంలో మేము సైతం... దీక్ష కొనసాగించారు. గేదె మెడలో పోస్టర్ వేసి పాలిచ్చే గేదెల్లారా.. మీరన్నా పరిపాలించడం నేర్పండి ఈ మూర్ఖపు దున్నపోతు జగన్ రెడ్డికి అంటూ వాల్ పోస్టర్ వేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెద్ద చెరువు కట్ట (గేట్) శ్రీ అంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరంపెనుకొండ పట్టణ కేంద్రంలో కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం వరకు 7 కిలోమీటర్ల మేర పెనుకొండ నియోజకవర్గ ఇంఛార్జ్ బి కె పార్థసారథి, మడకశిర నియోజకవర్గ ఇంఛార్జ్ గుండుమల తిప్పేస్వామి పాదయాత్ర చేపట్టి సంఘీభావం తెలిపారు. ఒంగోలు నియోజకవర్గంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కమిటీ కార్యదర్శి రామకృష్ణ సంఘీభావం తెలియజేశారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం వాడ్రపల్లి గ్రామంలో వినూత్న రీతిలో అవలో పడవలపై జెండాలు, ప్లకార్డులతో పట్టుకొని చెవిలో పువ్వులతో నిరసన తెలిపారు. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, యలమంచిలి నియోజకవర్గ ఇంఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

ఈ నిరసన కార్యక్రమాలలో పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, బొండా ఉమామహేశ్వరరావు, రెడ్డెప్పగారి శ్రీనివాసులరెడ్డి, వంగలపూడి అనిత, కాలువ శ్రీనివాసులు, పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, జ్యోతుల నవీన్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ళ నారాయణ, నెట్టెం రాఘురాం, తెనాలి శ్రావణ్ కుమార్, ఏలూరి సాంబశివరావు, పల్లా శ్రీనివాసరావు, మల్లెల రాజశేఖర్ గౌడ్, బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, పీజీవీఆర్ నాయుడు(గణబాబు), నిమ్మకాయల చినరాజప్ప, వేగుళ్ళ జోగేశ్వరరావు, గోరంట్ల బుచ్చియ్యచౌదరి, నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, గద్దె రామ్మోహన్ రావు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వామి, పయ్యావుల కేశవ్, మాజీ మంత్రులు దేవినేని ఉమా, ప్రత్తిపాటి పుల్లారావు, కిడారి శ్రావణ్ కుమార్, కిమిడి కళా వెంకట్రావు, గొల్లపల్లి సూర్యరావు, పితాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర, కన్నా లక్ష్మీనారాయణ, భూమా అఖిలప్రియ, పరిటాల సునీత, నియోజకవర్గ ఇంఛార్జులు, రాష్ట్ర, మండల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





















# ధర్మం దారితప్పిందా?

అన్యాయమే చట్టం అయినప్పుడు ఎదురించడమే నీ బాధ్యత కావాలి... చెగువేరా. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే చెగువేరా చెప్పిన మాటలే అందరికీ గుర్తుకువస్తున్నాయి. ఎలాంటి ఆధారాలు లేకుండా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేదు, గవర్నర్ అనుమతి కూడా తీసుకోకుండా ఎలా అరెస్ట్ చేశారు? చేయని తప్పుకు నెల రోజులకు పైగా జైలు శిక్ష అనుభవిస్తున్నారు. కేవలం రాజకీయ కక్షతోనే అక్రమంగా నిర్బంధించారనే భావన అందరిలో ఉంది. అంగుళ్ల కేసులో అందరికీ బెయిల్ వచ్చింది.. ఒక్క చంద్రబాబుకు తప్ప. ఫైబర్ నెట్‌లో ఏ-1కు బెయిల్ వచ్చింది, చంద్రబాబుకు రాలేదు. ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో మాజీ మంత్రి నారాయణకు బెయిల్ వచ్చింది. చంద్రబాబుకు మాత్రం రాలేదు. కోర్టు కోర్టుకి, తీర్పు తీర్పుకి ఇంత మార్పు ఉంటే మీ న్యాయస్థానాల్లో న్యాయం ఉన్నట్టా, లేనట్టా యువరానర్ అని బొబ్బిలి పులి సినిమాలో ఎన్టీఆర్ డైలాగ్‌లు ఈ సందర్భంగా గుర్తుకువస్తున్నాయి. ఏ వ్యవస్థనైనా మేనేజ్ చేయవచ్చు, ఏ వ్యవహారంలోనైనా చక్రం తిప్పవచ్చని జగన్ రెడ్డి రుజువు చేశారు.

ఇటీవల నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు ప్రజలను ఆలోచింపజేస్తున్నాయి. దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును రిమాండ్‌కు పంపారని లోకేష్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత పరిణామాలకు అద్దం పడుతున్నాయి. న్యాయమూర్తులపై దురుద్దేశాలు ఆపాదిద్దామని కాదు.. ఆపాదించడం కూడా సరికాదు. ప్రజల తరపున పోరాడుతున్నందుకు దొంగ కేసులు బనాయించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం ఆలస్యం కావడం కూడా ఒక శిక్షే అని లోకేష్ వ్యాఖ్యానించారు. ఆయన అవేదన ముమ్మాటికీ నిజమే అనిపిస్తోంది. వంద మంది దోషులు తప్పించుకున్నా పర్వాలేదు.. కానీ ఒక్క నిర్దోషికి కూడా శిక్షపడకూడదనేది సహజ న్యాయసూత్రం. స్కిల్ కేసులో మొదట రూ.3,350 కోట్ల అవినీతి అన్నారు. ఆ తర్వాత రూ.371 కోట్లు అని.. చివరకు ఏమీ లేక టీడీపీకి ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో వచ్చిన రూ.27 కోట్ల విరాళాలను స్కామ్‌గా చెబు తున్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబె డుతున్న నాలుగు స్తంభాల్లో అత్యంత కీలకమైంది న్యాయవ్యవస్థ. అలాంటి వ్యవస్థపై అపనమ్మకం ఏర్పడకూడదు. చట్టం ముందు అందరూ సమానమే. చట్టం ఎవరికీ చుట్టం కాదు. కానీ పాలకపక్షాలు చట్టాలను చుట్టాలుగా మార్చుకుంటున్నాయి.


మన్నవ సుబ్బారావు

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత న్యాయస్థానాలు అనేక కీలకమైన తీర్పులు ఇచ్చాయి. అవి దేశ గతిని, చరిత్రను మార్చాయి. ప్రభుత్వాలు చేస్తున్నటు వంటి తప్పిదాలను నియంత్రిస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశాయి. రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను కాపాడుతూ.. అవి అమలయ్యేలా న్యాయ స్థానాలు ఎప్పటికప్పుడు జోక్యం చేసుకుంటున్నాయి. కానీ కొంతమంది వ్యక్తుల వల్ల వ్యవస్థలకు చెడ్డపేరు వస్తోంది. ఇటీవల న్యాయస్థానాల్లో జరుగుతున్న పరిణా మాలు ప్రజాస్వామ్యవాదులను ఆలోచనలో పడేస్తు న్నాయి. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్మోహన్ రెడ్డి లక్ష కోట్ల అక్రమాస్తులు కూడబెట్టారనే అభియో గాలు ఉన్నాయి. ఇందుకు సబంధించి సీబీఐ 11, ఈడీ 6 ఛార్జిషీట్లు దాఖలు చేసింది. రూ.43 వేల కోట్ల అవినీతి జరిగిందని సీబీఐ నిర్ధారించింది. ఇందుకు సంబంధించిన ఆధారాలు సేకరించింది. 16 నెలలు జగన్ రెడ్డి జైలు జీవితం గడిపారు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడిగా రికార్డులకెక్కారు. న్యాయస్థానాలు సైతం ఇంత తక్కువ వ్యవధిలో ఇన్నివేల కోట్లు ఎలా సంపాదించారని ఆశ్చర్యం వ్యక్తం చేశాయి. అలాంటి కేసుల్లో గత దశాబ్ద కాలం నుంచి అడుగు ముందుకు పడటం లేదు. జగన్ రెడ్డి పదేళ్ల నుంచి బెయిల్‌పై తిరుగుతున్నారంటే ఇక లోపం ఎక్కడుంది? అంతకుముందు ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా కోర్టుకు హాజరయ్యేవారు. ఇప్పుడు హాజరుకాకపోవడం, ఇప్పటివరకు బెయిల్ కూడా రద్దు కాకపోవడం అనేక సందేహాలకు తావిస్తున్నాయి.

సొంత బాబాయి వివేకానంద రెడ్డి దారుణ హత్య కేసులో వైఎస్ అవినాష్ రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. చార్జిషీట్ లో పేరు ఉన్నప్పటికీ తప్పించుకు తిరుగుతున్నారు. దేశంలోనే సంచలనం సృష్టించిన హత్య కేసులో సీబీఐ స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపడమేమిటి? ఇప్పటివరకు సీబీఐ చేపట్టిన ఒక్క కేసు కూడా కొలిక్కి రాలేదు. కేంద్రం చేతుల్లో సీబీఐ పావుగా మారింది. మైనింగ్ కింగ్ గాలిజనార్దన్ రెడ్డి బెయిల్ స్కాం అప్పట్లో పెనుసంచలనం సృష్టించింది. బెయిల్ కోసం న్యాయమూర్తికి రూ.100 కోట్లు లంచం ఇవ్వజూపారని సీబీఐ కేసు నమోదు చేయడం మనం చూశాం. లంచం తీసుకుని బెయిల్ ఇచ్చిన జడ్జి జైలుపాలయ్యారు. విజయవాడలో సంచలం సృష్టించిన అయేషా మీరా హత్య కేసులో దోషి అనేది ఎవరో ఇప్పటికీ తేల్చలేకపోయారు. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రధాన నిందితుడు సత్యం బాబు నిర్దోషిగా బయటపడ్డాడు. కానీ కొన్ని సంవత్సరాల పాటు జైల్లో మగ్గారు. దీనికి ఎవరు బాధ్యులు? నెల్లూరు కోర్టులో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సంబంధించిన కేసుల ఫైళ్లు చోరీకి గురయ్యాయి. ఆ కేసులకు సంబంధించిన కీలక ఆధారాలు మాయమయ్యాయి. వైకాపాకు చెందిన ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ ను అత్యంత కిరాతకంగా చంపి డోర్ డెలివరీ చేస్తే బెయిల్‌పై దర్జాగా తిరుగుతున్నారు. కోడికత్తి కేసులో అరెస్టైన శ్రీనుకు బెయిల్ రాకుండా వేధిస్తున్నారు. కోడికత్తి కేసు విచారణకు హాజరుకాకుండా జగన్ రెడ్డి తప్పించుకు తిరుగుతున్నారు. ఎన్ఐఏ కూడా కోడికత్తి శ్రీను అమాయకుడని తేల్చిచెప్పినా ఐదేళ్లుగా జైల్లోనే మగ్గుతున్నారు. ఈఎస్ఐ కేసులో ఆధారాలు లేకపోయినా అచ్చెన్నాయుడును అక్రమంగా అరెస్ట్ చేసి 60 రోజుల పాటు జైల్లో బంధించారు. ఆధారాలతో సహా దొరికి జైలుకు పోవాల్సిన హంతకులు, దొంగలు, దోపిడీ దారులు బయట తిరుగుతుంటే.. అమాయకులు, నిర్దోషులు జైళ్లలో మగ్గుతున్నారు. చంద్రబాబు కేసులో న్యాయం లభిస్తుందని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూశారు. కానీ నిరాశే ఎదురైంది. ధర్మం దారి తప్పినట్లు ఉంది.

స్కిల్ డెవలప్ మెంట్‌కు సంబంధించి అక్రమంగా, కక్షపూరితంగా కేసు పెట్టారు కాబట్టే క్వాష్ పిటీషన్ కు వెళ్లానని చంద్రబాబు చెబుతున్నారు. న్యాయస్థానాల్లో నాకున్న అవకాశాలను వినియోగించుకుని నా నిజాయతీని నిరూపించుకున్న తర్వాతనే బెయిల్‌కు వెళ్తానంటున్నారు. ఏ తప్పు చేయనప్పుడు ఎందుకు భయపడాలని చంద్రబాబు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఎవరిపైనైనా ఎలాంటి కేసులైనా పెట్టవచ్చు, వాటికేమి పెద్దగా సాక్ష్యాధారాలు అవసరం లేదని జగన్ రెడ్డి భావిస్తున్నారు. తాను అనుకుంటే ఎవరినైనా జైలుకు పంపవచ్చని చంద్రబాబుపై కేసు ద్వారా జగన్ రెడ్డి నిరూపించారు. అరెస్టైన వారు వారి నిర్దోషిత్వాన్ని వారే నిరూపించుకోవాలి కాబట్టి కొంతకాలం జైలులో ఉంచవచ్చు. ఇలాంటి పోకడలు ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకే ప్రమాదం. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇంకా న్యాయం కనుచూపు మేరలో లేదని తెలిసినప్పుడు.. కత్తి తీసి పోరాటం చేయడమే సరైనదనే గురుగోవింద్ సింగ్ సూక్తిని ఈ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా చెప్పడం కూడా గమనంలోకి తీసుకోవాలి.

రాజ్యాంగ వ్యవస్థలపై అపనమ్మకం ఏర్పడితే.. ప్రజాస్వామ్యం కుప్పకూలిపోతుంది. ఈ నేపథ్యంలో న్యాయవ్యవస్థ ప్రతిష్ట మసకబారకూడదు. దేశంలో న్యాయస్థానంపై ప్రజల్లో అచంచలమైన విశ్వాసం ఉంది. నెలరోజుల నుంచి రాష్ట్ర ప్రజానీకం న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు. జగన్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించడం అయితే చేతగావడం లేదు. కానీ తెరవెనుక ఉండి కుట్రలు, కుతంత్రాలతో శకునిలా చక్రం తిప్పుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలు నడుంబిగించాల్సిన సమయం ఆసన్నమైంది. నిజం కూడా ప్రతిరోజూ ప్రచారంలో ఉండాలి. లేకపోతే అబద్ధాలు నిజంగా మారి సమాజాన్ని నాశనం చేస్తాయి. అందుకే చంద్రబాబు నాయుడు విడుదలయ్యే వరకు కూడా వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతూ ప్రతిరోజూ ఏదో ఒక రూపంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉండాలి. వాటిల్లో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలి. న్యాయం కాస్త ఆలస్యం కావొచ్చేమో కాని ధర్మం చంద్రబాబు పక్షానే ఉంది.

## అంటార్కిటికా మినహా అన్ని ఖండాల్లో బాబు కోసం తెలుగు ప్రజల సంఘీభావం

**వైసీపీ పాలనకు బుద్ధి చెప్పాలి : ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు**



చోడవరం (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ "బాబు గారికి తోడుగా.. ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం.." అంటూ చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్యబాబు ఆధ్వర్యంలో రావికమతం మండలం దొండపూడి గ్రామంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ డాక్టర్ వేపాడ చిరంజీవిరావు తన సంఘీభావాన్ని తెలియజేశారు. బాబుపై పెట్టిన కేసులన్నీ అక్రమ కేసులేనని, స్కిల్ డెవలప్మెంట్ కేసులో మొదటిగా రూ.3300 కోట్లు అవినీతి జరిగిందని, అనంతరం రూ.371 కోట్లు అని, మరోసారి రూ.271కోట్లు అంటూ చివరికి రూ.27 కోట్లు అవినీతి జరిగిందని సీఐడీ దొంకతిరుగుడు సమాధానాలు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. సీఐడీ ఆరోపిస్తున్న రూ.27 కోట్లు కూడా నాడు టీడీపీ కార్యకర్తలు సభ్యత్వాలు నమోదు చేయించుకున్నందుకు వచ్చాయన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో వచ్చిన డొనేషన్స్ ను సైతం అవినీతి అంటూ ప్రభుత్వ న్యాయవాదాలు వాధించడం వింతగా ఉందన్నారు. విరాళాలకు, అవినీతికి తేడా తెలియని దుస్థితిలో అధికారులు ఉన్నారా? అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఇప్పటి వరకు రాష్ట్రీయ, జాతీయ నాయకుడిగానే అందరికి తెలుసునని, జగన్‌రెడ్డి అక్రమ అరెస్టుతో అంటార్కిటికా మినహాయించి అన్ని ఖండాల్లో ఉన్న తెలుగు ప్రజలు సంఘటితమై సంఘీభావం తెలియజేస్తున్నారని అన్నారు. బాబుఖ్యాతి ఖండాంతరాలకు విస్తరించిందని అన్నారు. నాడు రైతు తన సేద్య భూమిలో ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సాయంతో చక్కగా పంట పండించుకుని గౌరవంగా జీవిస్తూ గడిపేవాడు. నేడు రైతుకు ఇచ్చే ఇన్ పుట్ సబ్సిడీలు తీసేయడం వల్ల పరిస్థితి కూలీల స్థాయికి దిగజారింది. బాబు పాలనలో పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ కు పుష్కలంగా తీసుకొస్తే.. నేడు అసలు పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే పరిస్థితి లేదన్నారు. సాధరణంగా విద్యుత్ తీగపై చేయి పెడితే మనకు షాకొడుతుందని, కానీ వైసీపీ పాలనలో కరెంట్ బిల్లులు పట్టుకుంటేనే షాక్ కొడుతుందన్నారు. రాష్ట్రంలో ఉపాధి లేక ఎంతో మంది యువత రాష్ట్రం విడిచి వలస పోతున్నారని, ఉద్యోగులకి ఫించనుదార్లుకి జీతాలు, పించన్లు ఇవ్వలేక రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దిగజార్చారని అన్నారు. తెరచని పుస్తకంలా తెల్ల కాగితంలా ఉన్న బాబు జీవితంపై కావాలనే జగన్ రెడ్డి మసిపూని అబద్ధాలు వల్లేవేస్తున్నారని అన్నారు. ఇకనైనా విద్యావంతులు, ఉద్యోగులు, మేధావివర్గం ఈ అప్రజాస్వామిక విధానాలను ఖండించి బుల్లెట్ కంటే బలమైన మీ బ్యాలెట్‌తో 2024 ఎన్నికల్లో వైసీపీ పాలనకు బుద్ధి చెప్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని చిరంజీవిరావు కోరారు. ఈ కార్యక్రమంలో తాతయ్య బాబు, మల్లు నాయుడు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మండల అధ్యక్షులు, సర్పంచులతో పాటుగా అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధారాలు లేని కేసులో చంద్రబాబును జైలుపాలు చేసిన వైసీపీ

**నెల్లూరులో బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడి ఆధ్వర్యంలో వినూత్న నిరసన**



నెల్లూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు విషయంలో న్యాయస్థానాలు త్వరితగతిన తీర్పులు ఇవ్వాలని కోరుతూ నెల్లూరు సిటీలోని మహాలక్ష్మమ్మ ఆలయంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎటువంటి ఆధారాలు లేని కేసులో చంద్రబాబును ఇరికించి ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వానికి తగిన బుద్ధి వచ్చేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ అదిశక్తి అవతారమైన దుర్గమ్మవారి వేషాధారణ ధరించిన అభినయశ్రీ చేతిలో కర్పూరం వెలిగించి నిరసన తెలిపారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిన వారిని కఠినంగా శిక్షించాలని ఆ అమ్మవారిని కోరుకున్నారు. రాక్షస పాలనను అంతంమొందించలంటే రాక్షస సంహారం జరిగి తీరాల్సిన అవసరం ఉందని, అలాగే ఏపీలో జగన్ రెడ్డి ప్రభుత్వం పోవాలంటే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టీడీపీకి చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదిశక్తి వేషదారనిలో అభినయశ్రీ, డాక్టర్ గణేష్‌కుమార్, సిద్ధకళాచారి, కల్వకుంటబాస్కర్, రెహమాన్, దొండపాని రాజ కుమార్, అద్దంకి చంద్ర, పెంచలయ్య పద్మాబాయి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు జైలులో లేరు.. జనం గుండెల్లోవున్నారు!

మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ,రాజీవ్ గాంధీల తర్వాత భారతదేశంలో మరే రాజకీయ నాయకుడికి కూడా ఇంత గౌరవం దక్కలేదు. చంద్రబాబు ఒక నీతి శిఖరం. తన 45 ఏళ్ల రాజకీయ జీవితం ప్రజలకే అంకితం చేసిన మహానాయకుడు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలు పాలు చేశారు దుర్మార్గపు పాలకులు. ప్రజల పక్షాన పోరాడుతున్న చంద్రబాబుపై ఒక్క ఆధారం చూపకుండా అక్రమంగా అరెస్టు చేసి దండుకొన్న పాపిష్టి డబ్బుతో వ్యవస్థలను మేనేజ్ చేసి నెలరోజులుగా జైలులో వుంచారు. కానీ చంద్రబాబు జైలు లేరు ప్రజల గుండెల్లో వున్నారు. చీకట్లు కమ్మిన ఆంధ్రప్రదేశ్‌లో వెలుగులు నింపే చంద్రుడు చంద్రబాబే అని నెలరోజులుగా చంద్రబాబు అక్రమ అరెస్టుపై తెలుగు రాష్ట్రాలలోనే కాదు, దేశ, విదేశాలలో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రముఖులు,అన్ని వర్గాల వారు స్పందిస్తున్నారు. స్కిల్ డెవలప్మెంట్‌లో నిధులు దుర్వినియోగం అయ్యాయని అక్రమ కేసులు బనాయించి చంద్రబాబును జగన్ రెడ్డి ప్రభుత్వం కక్ష పూరితంగా అరెస్ట్ చేసిందని సినీ, రాజకీయ. పలు రంగాల ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా, వేదికగా, మీడియా ముఖంగా జగన్ దుష్ట రాజకీయం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు ప్రజలు ఉన్న ప్రతి చోట చంద్రబాబు అక్రమ అరెస్టుపై పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు వేల సంఖ్యలో ప్రజలూ స్వచ్ఛందంగా దీక్షలు, ధర్నాలు, ర్యాలీలతో అనేక రూపాల్లో నిరసన తెలుపుతున్నారు.ఏపీలో ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేశారని. అధికార దుర్వినియోగం చేసి చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేశారని. కానీ అరచేతిని అడ్డుపెట్టి సూర్య కాంతిని అపలేరని, చంద్రబాబు అరెస్ట్ బాధాకరం అంటూ ప్రజలు బాధ పడుతున్నారు. చంద్రబాబు అరెస్టుతో మహిళలు పెద్ద ఎత్తున బయటకు వచ్చి ఆందోళన చేస్తున్నారు. చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేశారు కాబట్టే ఆయన కు మద్దతుగా నిరసనలు తెలుపుతున్నారు.సైకో పరిపాలనవల్ల రాష్ట్రం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్కిల్ డెవలప్మెంట్‌పై మంత్రివర్గం నిర్ణయం తీసు కుంది. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా చంద్రబాబును అరెస్ట్ చెయ్యడం అంటే ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాకి తెలియకుండా జరిగిందా అని ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. రోజు, రోజుకు చంద్రబాబుకు పెద్ద ఎత్తున మద్దతు పెరుగుతూనే ఉంది. ఎక్కడెక్కడి నుంచో నాయ కులు, అభిమానులు, అమరావతి రైతులు రాజమహేం ద్రవరం వచ్చి నారా భువనేశ్వరి గారిని కలిసి సంఘీ భావం తెలియజేస్తూనే ఉన్నారు. మీకు మేం ఉన్నా మంటూ ధైర్యం చెబుతున్నారు. మా బాబును చూడాలని పలువురు అభిమానులు కాలి నడకన రాజమ హేంద్రవరం వస్తున్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ గుడ్డి ప్రభుత్వానికి కళ్లు తెరిపిద్దాం అని రాష్ట్రవ్యాప్తంగా కాంతితో క్రాంతి కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు వేల సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలూ స్వచ్ఛందంగా ఇళ్లలో లైట్లు ఆర్పేసి, సెల్‌ఫోన్ల లైటింగ్, కొవ్వొత్తులు, కాగడాల వెలుగులతోను, రోడ్ల మీద వాహనాల హెడ్‌లైట్లు బ్లింక్ చేస్తూ నిరసన తెలిపారు. పలుచోట్ల జనసేన, సీపీఐ నేతలు, కార్యకర్తలు కూడా కార్యక్రమాల్లో పాల్గొని సంఘీభావం తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాలు,కర్ణాటక రాష్ట్రంలో ముఖ్య కూడళ్లలోనూ. ఎస్టేట్స్ అపార్ట్‌మెంట్ లో విద్యుత్ లైట్లు ఆపివేసి ప్రజలంతా బయటకు వచ్చి కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టకు నిరసనగా చేపట్టిన కాంతి తో క్రాంతి కార్యక్రమం సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. కాంతితో క్రాంతి ఫర్ సీబీఎన్ హ్యాష్ ట్యాగ్‌తో వేల సంఖ్యలో నెటిజన్లు ట్వీట్లు చేశారు. ఇది ఇండియా ట్రెండ్స్‌లో నాలుగో స్థానంలో నిలవడం గర్వకారణం. రాక్షస పాలన అంతం కావాలని, చీకట్లు తొలగిపోయి ఆంధ్రప్రదేశ్‌లో వెలుగు నింపాలని, దీపాల వెలుగులు రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, మచ్చ లేని చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని మహా నాయకుడు చంద్రబాబుకి మద్దతుగా కోటి కాంతులై వెలిగాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో అక్రమ అరెస్టకు నిరసనగా ఊరూ, వాడా కాంతితో క్రాంతి వినూత్న కార్యక్రమంలో కోటి కాంతులు వెల్లి విరిసాయి. ప్రజలు స్వచ్ఛందంగా బయటకు వచ్చి కాగడాలు, కొవ్వొత్తులు, ప్రమిదలు, సెల్‌ఫోన్ లైట్లతో ర్యాలీలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడతామని, చంద్రబాబును తిరిగి అధికారంలోకి తీసుకొస్తామని బెంగళూరులోని ఐటీ, కార్పొరేట్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. చంద్ర బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బెంగళూరు మారత హళ్లిలో టీడీపీ ఫోరం ఆధ్వర్యంలో సమర శంఖారావం సభ నిర్వహించడంతో బెంగళూరుతో పాటు కర్ణాటక వ్యాప్తంగా నివసించే తెలుగు ప్రజలు, అభిమానులు, మహిళలు, ఐటీ-కార్పొరేట్ సంస్థల ఉద్యోగులు అధిక సంఖ్యలో ప్రజలు, అభిమానులు హాజరవడం విశేషం. అభివృద్ధి వినాశక పాలనకు చరమగీతం పాడడానికి బెంగళూరు సహా దేశ, విదేశాల్లో ప్రపంచ వ్యాప్తంగా నివసించే తెలుగువారంతా కలసి రావాలని ఐటీ ఉద్యోగులు పిలుపునిచ్చారు. చంద్రబాబును అన్యా యంగా, అక్రమంగా అరెస్టు చేశారని జగన్‌పై జనా గ్రహం రోజు,రోజుకు పెరిగిపోతుంది. జగన్‌రెడ్డి ఎన్ని జన్మలెత్తినా మచ్చలేని చంద్రబాబుకి అవినీతి మరక అంటించలేదని, తెలుగుప్రజలే కాదు,అన్ని దేశాల ప్రజలు ఆత్మీయంగా అభిమానించే ఆదర్శ నాయకుడు చంద్రబాబు అని, అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్మోసకారి మాయోపాయాలను ప్రపంచమంతా ముక్త కంఠంతో ఖండిస్తుంది. ఎటువంటి ఆధారాలు చూపకుండా కేవలం కక్ష సాధించడం కోసం చంద్రబాబుని అరెస్టు చేసిన సైకో మనస్తత్వం పై దేశవ్యాప్తంగా చర్చజరుగుతుంది. ఛీ కొదుతుంది. 107 దేశాల్లో చంద్రబాబుకు మద్దతుగా నిలుస్తున్నారు ప్రజలు. కావునా ఆ మహానాయకుడు జైలు లో లేరు, ప్రజల్లో గుండెల్లో వున్నారు,ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని అరెస్టు ప్రపంచ వ్యాపంగా ఖండించడం, మద్దతుగా నిలవడం తొలిసారి.మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ,రాజీవ్ గాంధీ ల తర్వాత భారతదేశంలో మరే రాజకీయనాయకుడికి కూడా ఇంత గౌరవం దక్కలేదు.

చంద్రబాబు 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో తన జీవితాన్ని దారపోశారు, ఎన్నడూ అవినీతి మరక అంటని చంద్రబాబు కి అవినీతి మరక అంటించాలని చూస్తున్నాడు ఈ నీచపు ,ఆర్థిక వుగ్రవాది జగన్ రెడ్డి. చంద్రబాబును అవినీతి పరుడుగా, శత్రువుగా పరిగణిస్తూ ఆయనపై పగ, ప్రతీకారంతో రగిలిపోతూ అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించి తన కక్షతీర్చుకొన్నాడు. ప్రపంచ ప్రజలకు కూడా తన సమున్నత వ్యక్తిత్వంతో తన విలక్షణ వ్యవహార శైలితో, అధునికతకు, వాస్తవికతకు, అంతర్జాతీయ కరణకు ప్రతిబింబం చంద్రబాబు. ఆయన తెచ్చిన సంస్కరణలు అంతర్జాతీయంగా, ప్రతిష్ట తెచ్చి పెట్టాయి. సంస్కరణలు అమలుతో అధునిక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ పటంలో అయన తెచ్చిన గుర్తింపును, ఆయన పాలనను ఇప్పుడు ప్రజలు ప్రధానంగా చెప్పుకొంటున్నారు. ఆధునిక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు అంతర్జాతీయ గౌరవం తెచ్చారు. టెక్నాలజీకి,ఐటీకి పెద్ద పీటవెయ్యడం, విద్య, విజ్ఞానాల కేంద్రంగా హైదరాబాద్ నగర రూపురేఖలు మారడానికి ఆయన దూరదృష్టి ఫలితమే. సిద్ధాంతాలను,ఆర్థిక విధానాలను, అభివృద్ధి రాజకీయాలను నమ్ముకున్న దేశ స్థాయి నేతలలో అగ్రగణ్యుడు చంద్రబాబు. తన వినూత్న విధానాలతో, కార్యక్రమాలతో, విలువలతోకూడిన రాజకీయాలతో రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటానికి, రాష్ట్రాన్ని ప్రత్యేక స్థానంలో నిలబెట్టడానికి నిరంతరం శ్రమించారు. చంద్రబాబు అక్రమ కేసులో జైలుకు వెళ్లిన తరవాత ఆయన గొప్పతనం బయటపడింది. ఆయన రాష్ట్రానికి చేసిన మేళ్లు బయటకి వస్తున్నాయి. చంద్రబాబుపై అవినీతి ముద్ర వెయ్యాలని చూస్తే అయన చేసిన అభివృద్ధి బయటకు వచ్చింది. ఐటీ ఫలితాలు అనుభవించే లక్షల మంది వారి గుండెలలో చంద్రబాబు కృషి ఏంతో దాగి వుంది. ఐటీ రంగంలో ఉద్యోగాలు పొంది అత్యున్నత జీవన ప్రమాణాలతో జీవిస్తున్న లక్షలాది మంది యువతీ యువకులు వీధుల్లోకి వచ్చి చంద్రబాబు తమకు చేసిన మేలు గురించి గొప్పగా, గర్వంగా చెప్పడం విశేషం.నీ కోసం మేము వున్నాము అంటూ ఐటీ ఉద్యోగులు గర్జిస్తున్నారు. జగన్ రెడ్డి ప్రేరేపిత పక్షపాత అన్యాయమైన అరెస్టుకి దారి తీసింది.దాని వల్ల నిర్దోషి శిక్ష అనుభవించాల్సివచ్చింది. నేరస్తులు రాజ్యాలు ఎలుతూ నీతిమంతులను జైళ్లకు పంపుతున్నారు. అసుర సంధ్య వేళ పుట్టిన వారు పాలకులు అయితే పాలన ఇలానే ఉంటుంది. ఏది ఏమైనా చంద్రబాబు జైలులో లేరు, జనం గుండెల్లో వున్నారు.

## ఆధారాలు లేని కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారు

**- జగ్గయ్యపేట రిలే నిరాహార దీక్షకు నెట్టెం రఘురామ్ సంఘీభావం**



జగ్గయ్యపేట (చైతన్యరథం): చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుని నిరసిస్తూ "బాబుతో నేను బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలో గత 31 రోజులుగా దీక్ష శిబిరంలో సోమవారం పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు తెలుగు మహిళల, గ్రామ పార్టీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మాజీమంత్రి నెట్టెం రఘురామ్ తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధారాలు లేని కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ ప్రతిఒక్కరూ ముందుకు వచ్చి చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. నిజాయితీపరుడైన చంద్రబాబుని ఇబ్బందులకు గురిచేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుని నిరసిస్తూ దేశ, విదేశాల్లోని తెలుగువారు శాంతియుతంగా తమ నిరసన తెలియజేస్తున్నారని, కానీ కేంద్రంలో ఉన్న పెద్దలు మాత్రం స్పందించకపోవడం బాధాకరమన్నారు. 16 నెలలపాటు జైల్లో ఉన్న జగన్‌రెడ్డికి సంఘీభావంగా ఒక్కరు కూడా ముందుకు రాలేదని, చంద్రబాబుకు అరెస్టుతో రెండు తెలుగు రాష్ట్రాల్లో నిత్యం ధర్నాలు, నిరసనలు తెలియజేస్తున్నారని చంద్రబాబుకు ఉన్న ప్రతిష్ట ఏపాటిదో ఇప్పటికైనా తెలుసుకోవాలన్నారు. అక్రమ కేసుల నుంచి కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు రావడం ఖయామన్నారు. ఈ కర్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, మక్కపేట గ్రామ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మల్లెల శివ, మక్కపేట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ దీక్షకు మాజీ ఎమ్మెల్యే జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య తన సంఘీభావం తెలిపారు.

## ప్రజా క్షేత్రంలో వైసీపీకి ఓటమి తప్పదు

**ప్రజా సంక్షేమం ముసుగులో వైసీపీ ప్రభుత్వం అవినీతి చేస్తోంది : గోరంట్ల బుచ్చయ్యచౌదరి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రజా సంక్షేమం ముసుగులో వైసీపీ ప్రభుత్వం అవినీతి చేసి ప్రజలను దోచుకుంటున్నారని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశానుసారం 28వ రోజు సోమవారం రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో కడియం మండలం వేమగిరి గ్రామంలో గ్రామ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, జోన్ 2 కోఆర్డినేటర్ మందలపు రవి, తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్, రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ పాల్గొని చంద్రబాబుకు మద్దతుగా తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ... చంద్రబాబు అక్రమ అరెస్టును రాష్ట్ర ప్రజానీకం ముక్తఖకంఠంతో ఖండిస్తోందని, చంద్రబాబు అరెస్టుతో వైసీపీ పరిస్థితి మరింత దిగజారిపోయిందని ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీ ప్రభంజనం సృష్టిస్తుందని గోరంట్ల అన్నారు. రూ.వేల కోట్ల అవినీతి కేసులో కూరుకుపోయిన సీఎం జగన్ రాష్ట్రంలో ఆరాచక పాలన సాగిస్తున్నారని తమ నాయకుడిని జైల్లోనే పెట్టి ఎన్నికలలో తిరిగి అధికారం పొందాలని సీఎం జగన కుట్ర చేస్తున్నారని ఎన్ని కుట్రలు చేసినా వచ్చేది టీడీపీ ప్రభుత్వమే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసుతో చంద్రబాబు నాయుడుకు సంబంధం లేదని తొలుత సీఐడీ అధికారులు పేర్కొన్నారని, రూ.370 కోట్ల అవినీతి జరిగిందని చెప్పి.. తాజాగా రూ.27 కోట్ల జరిగిందని అంటున్నారని మరిన్ని రోజులు పోతే అసలు అవినీతి ఏమి జరగలేదని అంటారని ఎద్దేవా చేశారు. ఫైబర్ నెట్ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చినందుకా అక్రమాలు జరిగాయని అంటున్నారని ఆయన నిలదీశారు. ఫైబర్‌నెట్‌లో అక్రమాలు జరిగాయని సీఐడీ అధికారులు చెబుతుండం సిగ్గుచేటని అని ప్రజలకు టెక్నాలజీ అందించిన చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయమని త్వరలోనే మచ్చలేని నేతగా చంద్రబాబు జైలునుంచి తిరిగి వస్తారని అన్నారు.

ఈ సందర్భంగా జనసేన నాయకులు కందుల దుర్గేష్ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయిందని,ఈ అంధకారాన్ని తొలగించడానికి టీడీపీ-జనసేన పార్టీలు కలిసి పోరాటం చేస్తాయని ఈ సైకోని నియంత్రించడానికి జనసేన పార్టీ నుండి పూర్తి మద్దతు ఇస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కడియం మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్, రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర టీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి అన్నందేవుల చంటి, తూర్పుగోదావరి జిల్లా టీసీ సెల్ అధ్యక్షులు పితాని శివరామకృష్ణ, గంగిన హనుమంతరావు, మార్ని వాసుదేవ్,ప్రత్తిపాటి రామారావు చౌదరి, వాసంశెట్టి నాగబాబు, గుత్తుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానాల్లో న్యాయం ఉన్నట్టా, లేనట్టా..

- చేయని తప్పుకు నెల రోజులకు పైగా జైల్లో ఉంచి శిక్షించడమా?
- ఆమదాలవలసలో తెలుగుయువత ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ
- పాల్గొన్న కూనరవికుమార్, శ్రీరామ్ చినబాబు



ఆమదాలవలస (చైతన్యరథం) : నేను సైతం బాబు కోసం అంటూ ఆమదాలవలసలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కూన రవి కుమార్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలో రిలే నిరాహార నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... ఎలాంటి ఆధారాలు లేకుండా స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారు. ఎఫ్ఐఆర్ లో పేరు లేదు, గవర్నర్ అనుమతి కూడా తీసుకోకుండా ఎలా అరెస్ట్ చేశారు? చేయని తప్పుకు నెల రోజులకు పైగా జైలు శిక్ష అనుభవిస్తున్నారు. కేవలం రాజకీయ కక్షతోనే అక్రమంగా నిర్బంధించారనే భావన అందరిలో ఉంది. అంగుళ్ల కేసులో అందరికీ బెయిల్ వచ్చింది.. ఒక్క చంద్రబాబుకు తప్ప. ఫైబర్ నెట్ లో ఏ-1కు బెయిల్ వచ్చింది, చంద్రబాబుకు రాలేదు. ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో మాజీ మంత్రి నారాయణకు బెయిల్ వచ్చింది. చంద్రబాబుకు మాత్రం రాలేదు.

అసలు న్యాయం ఉన్నట్టా లేనట్టా? అని కూన రవికుమార్ సందేహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ వ్యవస్థలపై అపనమ్మకం ఏర్పడితే.. ప్రజా స్వామ్యం కుప్పకూలిపోతుంది. ఈ నేపథ్యంలో న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠ మసకబార కూడదు. దేశంలో న్యాయ స్థానంపై ప్రజల్లో అచంచలమైన విశ్వాసం ఉంది. నెలరోజుల నుంచి రాష్ట్ర ప్రజానీకం న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు. జగన్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించడం అయితే చేతగావడం లేదు. కానీ తెర వెనుక ఉండి కుట్రలు, కుతంత్రాలతో శకునిలా చక్రం తిప్పుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకో వడానికి ప్రజలు నడుంబిగించాల్సిన సమయం ఆసన్నమైందని శ్రీరామ్ చినబాబు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లో తెలుగు యువత శ్రీకాకుళం పార్లిమెంట్ అధ్యక్షుడు మెండ దాసు నాయుడు, ప్రధాన కార్యదర్శి బలగ శంకర్ భాస్కర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున యువత ముందుకు కదిలారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు : సౌమ్య

నందిగామ (చైతన్యరథం) : రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, వెంటనే నారా చంద్రబాబునాయుడుని విడుదల చేయాలని "బాబు కోసం మేము సైతం" అంటూ మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 26వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వీరులపాడు మండలం గోకరాజుపల్లి, జమ్మవరం, బోడవాడ గ్రామ తెదేపా మహిళ నేతలు మరియు తెదేపా నేతలకు స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య నిమ్మరసం అందజేసి వారి దీక్షను విరమింప చేయడం జరిగినది.



# అవినీతి ప్రభుత్వానికి సమాధి కట్టేందుకు ప్రజలు సిద్ధం

- వైజాగ్ లో 45 వేల కోట్ల భూములు దోచుకున్న జగన్ ముఠా
- న్యాయం గెలుస్తుంది.. బాబు బయటికి వస్తారు
- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు

పల్నాడు (చైతన్యరథం) : అవినీతి వైసీపీ ప్రభుత్వానికి శాష్టంగా సమాధి కట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బాబుతో మేము సైతం సేవలపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్షలు వినుకొండలో 26వ రోజు కొనసాగాయి. దీక్షలను ప్రారంభించిన జీ.వీ ఆంజనేయులు మాట్లాడుతూ... రాష్ట్రంలో దోపిడీ రాజ్యం సాగుతుందని విశాఖపట్నంలో రూ.45 వేల కోట్ల విలువ చేసే భూములను జగన్‌రెడ్డి దోచుకుందని విమర్శించారు. అవినీతి అక్రమాలకు కేరాఫ్‌గా మారిన జగన్‌రెడ్డి నీతికి నిజాయితీకి నిలువుటద్దమైన చంద్రబాబునాయుడుపై అవినీతి మరకలు అంటించేందుకు తప్పుడు కేసులు బనాయించి అక్రమ అరెస్టులు చేయించారని దుయ్యబట్టారు. అవినీతి పరుడు బయట.. నీతివంతుడు జైల్లో ఉన్నారని ప్రజాస్వామ్యాన్ని ప్రజలే కాపాడాలని అన్నారు. లక్షల కోట్లు దోచుకున్న జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. నాలుగున్నర ఏళ్ల వైసిపి అవినీతి అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీడీపీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు ముందుకు సాగి నిత్యం ప్రజల్లో ఉండి ఇంటిం టికి ప్రచారం చేయనున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఎత్తివేసేంతవరకు టీడీపీ శ్రేణులు పోరాటం సాగిస్తూ అండగా నిలుస్తుందని అన్నారు. దుర్మార్గపు వైసీపీ పాలనను అంతమొందించేందుకు గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజా వ్యతిరేక విధానాన్ని వివరించి ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని అన్నారు. అరాచక వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వినుకొండ నియోజకవర్గం పరిశీలికలు మానుకొండ శివప్రసాద్ నిమ్మరసం ఇచ్చి దీక్ష చేస్తున్న శావల్యాపురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు దీక్షను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోరంట్ల హనుమంతరావు, గద్దె వీర మస్తాన్రావు, గడిపూడి విశ్వనాథం, అమృత పూడి కోటయ్య ఎస్సీ, మల్లాపరపు రవికుమార్, జుంజు యోహాను, సాదినేని కృష్ణ, బొల్లా పేరయ్య, ధన్నవరపు శ్రీనివాసరావు, ఇండ్ల ప్రసాదు, శావలాపురం కోటయ్య తదితరులు పాల్గొన్నారు



# కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారు

- రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం ధారు నాయక్



పల్నాడు (చైతన్యరథం): ఎలాంటి ఆధారాలు లేకుండా స్కిల్ డెవలప్మెంట్ కేసులో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారని, ఎఫ్ఐఆర్‌లో పేరు లేదు, గవర్నర్ అనుమతి కూడా తీసుకోకుండా ఎలా అరెస్ట్ చేశారు? చేయని తప్పుకు నెల రోజులకు పైగా చంద్రబాబు జైల్లో శిక్ష అనుభవిస్తున్నారని రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.ధారునాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ కక్షతోనే అక్రమంగా నిర్బంధించారనే భావన అందరిలో ఉందని, అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చమర గీతం పాడాలని పిలుపునిచ్చారు. 25 పార్లమెంట్లు సీట్లు ఇవ్వండి కేంద్రం ప్రభుత్వం తలదించుతానని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వం దగ్గర తలదించుకున్నాడని పేర్కొన్నారు.

ఒక్క ఛాన్స్... ఒక్క ఛాన్స్ అంటూ పాదయాత్రలో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేశాడని, రాష్ట్ర అభివృద్ధి గాలికి వదిలేసి ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు తీసుకుంటున్నాడని ఇది రాజకీయాల్లో మంచి సాంప్రదాయం కాదన్నారు. రాష్ట్రంలో లా అండ్ అర్డర్ కొంటుపడిందని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి కొల్లి ఆంజనేయులు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్టా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి మరక అంటని చంద్రబాబుపై బురదజల్లే ప్రయత్నం

- విజయవాడలో టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు
- మహిళలతో కలిసి విష్ణు సహస్రనామం, లలితా సహస్ర నామం, హనుమాన్ చాలీసా పఠించిన బుచ్చిరాంప్రసాద్



విజయవాడ (చైతన్యరథం) : టీడీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నుంచి త్వరగా విడుదలై మళ్ళీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలు అందించాలని కోరుతూ సోమవారం విజయవాడలోని కేశినేని చిన్ని కార్యాలయంలో టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు బుచ్చిరాం ప్రసాద్‌తో సహా 100 మంది మహిళలు 108 సార్లు విష్ణు సహస్ర నామం, 108 సార్లు లలితా సహస్ర నామం, 1300 సార్లు హనుమాన్ చాలీసా పఠించారు. ప్రజా బలం, దైవానుగ్రహంతో చంద్రబాబునాయుడు తప్పుడు కేసుల నుంచి బయటపడి వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తారని బుచ్చిరాం ప్రసాద్ విశ్వాసం వ్యక్తం చేశారు. 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పని చేసిన జననేతపై అక్రమ కేసులు పెట్టి, రిమాండ్‌కు తరలించడం అన్యాయమని, 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి మరక అంటని చంద్రబాబుపై కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అరాచకమే హద్దుగా పరిపాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి త్వరలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు ఓటుతోనే బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఆధారాలు లేని కేసుల నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావడం ఖాయమని, అధినేత ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడ్ని వేడుకున్నామని బుచ్చిరాం ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు సూర్యనారాణ, గార్లపాటి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో 28వ రోజు రిలే నిరాహారదీక్ష



ఆదోని (చైతన్యరథం): నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు అన్న ఆధ్వర్యంలో 28వ రోజు రిలే నిరాహారదీక్ష జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకంగా బాబు కోసం మేము సైతం అంటూ తెలుగుదేశం పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం టి ఎన్ ఎస్ ఎఫ్ తెలుగునాడు విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర అరెస్టుకు సంఘీభావంగా రిలే నిరాహార దీక్షలు కూర్చోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్న, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున్న తరలివచ్చి దీక్ష కూర్చున్న వారికి మద్దతుగా నిలచి సంఘీభావం తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమకు ఉరేసాడు.. తల్లిని, చెల్లిని వదిలేసాడు! సిబిఐ, ఈడి, బాబాయ్ హత్య కేసులో తమ్ముడు అవినాష్ రెడ్డిని కాపాడడానికి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేసాడు. నీళ్లు, నిధులు, నియామకాలను గాలికి వదిలేసాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని తప్పుడు అక్రమ కేసు లు పెట్టినా.. భయపడటానికి తెలుగుదేశం కార్యకర్తలు సిద్ధంగా లేరు సిబిఐ ఈడీ కేసుల్లో ముద్దాయిలు మాపై బురద జల్లి కడుక్కోమంటున్నారు. ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి పబ్బం గడుపుకున్నావ్ నాసిరకం మద్యంలో లక్ష కోట్లు దండుకున్నావని అన్నారు.

# చంద్రబాబు అరెస్టుపై గర్జించిన రెడ్లు

- చెన్నేకొత్తపల్లిలో టీడీపీ రిలే దీక్షలకు మద్దతు పలికిన రెడ్డి సోదరులు
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉన్నామన్న పరిటాల సునీత
- పరిటాల కుటుంబం రెడ్లకు వ్యతిరేకం కాదన్న పరిటాల శ్రీరామ్
- రెడ్లకు సముచిత స్థానం టీడీపీ తోనే సాధ్యమన్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి
- కార్యకర్తల కోసం కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్న పార్టీ టీడీపీ అన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర
- రెడ్డి కులం నుంచి జగన్మోహన్ రెడ్డిని వెలివేయాలన్న ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి
- ప్రజాస్వామ్యవాదులంతాఎక్కడున్నారు.. చిలకం మధుసూదన్ రెడ్డి









రాప్తాడు (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టుపై రెడ్డి సోదరులు కన్నెర్ర చేశారు. ఆయనది ముమ్మాటికి అక్రమ అరెస్టు అంటూ తెలుగుదేశం పార్టీకి మద్దతుగా రిలే దీక్షలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తొలిసారిగా రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లిలో టిడిపి నాయకులతో రెడ్డి సోదరులు రిలే దీక్షలు చేపట్టారు. మండలంలో పలు గ్రామాల నుంచి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పరిటాల సునీత, కొల్లు రవీంద్ర, పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డి సోదరులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాలు ఎంతో అభివృద్ధి చేసిన నాయకుడు చంద్రబాబు అని.. అలాంటి వ్యక్తి తప్పు చేసే పరిస్థితి లేదని అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ కు దిక్సూచిగా ఉన్న ఆయనను అరెస్టు చేయడం సరైన చర్య కాదన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, ఇతర ముఖ్య నాయకులు మాట్లాడుతూ...

### రాప్తాడులో నీ సీటు ఉందో లేదో చూసుకో ప్రకాష్ రెడ్డి.. మాజీ మంత్రి పరిటాల సునీత

వచ్చే ఎన్నికల్లో నాతోపాటు శ్రీరామ్ కు సీటు రాదంటూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి.. ముందు తన సీటు సంగతి చూసుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత హితవు పలికారు. 30 రోజులుగా చంద్రబాబు అరెస్టు కు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలకు ఎంతో మంది మద్దతు తెలుపుతున్నారన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మా రెడ్డి సోదరులు మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. ఈ దీక్షలు జరగకుండా చేయడానికి కూడా అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేశారని.. కానీ రెడ్డి సోదరులు ధైర్యంగా ముందుకు రావడం హర్షనీయమన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టు తర్వాత కులాల వారిగా వందలాది మంది తరలివచ్చి ప్రతిరోజు నిరసనలు తెలియజేస్తున్నార న్నారు. ఇటీవల ధర్మవరంలో ముస్లింలు భారీగా తరలివచ్చారని అలాగే కనగానపల్లిలో కురుబలు వేల సంఖ్యలో వచ్చారన్నారు. దీనిపై కక్ష గట్టిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి120మంది పై అక్రమంగా కేసులు పెట్టించారన్నారు. ఇందులో 20 మంది వారి వారి ఇండ్ల వద్ద ఉన్నప్పటికీ వారిపై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. పోలీసుల ద్వారా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఇలా అణిచివేత ధోరణులు ప్రదర్శిస్తున్నారని.. ఆయనకు ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకుందన్నారు. అందుకే ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ కు రాప్తాడులో తనకు సీటు రాదని ప్రచారం చేస్తున్నారన్నారు. నువ్వు నీ సోదరులు చేస్తున్న అక్రమాలు అరాచకాలు చూసి వచ్చే ఎన్నికల్లో మీకు సీటు ఇస్తారా లేదా అన్నది తెలియడం లేదని కాబట్టి ముందు మీ సంగతి చూసుకోవాలన్నారు. సీఎం జగన్ మార్చి ఏప్రిల్ లో ఎన్నికలు జరుగుతాయని చెప్తున్నారని.. ఇప్పుడే కాదు ఎప్పుడు ఎన్నికలు వచ్చిన మేము పోటీకి సిద్ధంగా ఉన్నామన్నారు రాష్ట్రంలో రేపు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని కచ్చితంగా 160 స్థానాలకు తగ్గకుండా విజయం సాధిస్తామన్నారు. భవిష్యత్తులో కూడా రెడ్డి సోదరులు తమకు ఇలాగే మద్దతు ఇవ్వాలని.. రాప్తాడులో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి దౌర్జన్యాలకు అడ్డువేద్దామని సునీత పిలుపునిచ్చారు..

### పరిటాల కుటుంబం రెడ్లకు వ్యతిరేకం కాదు.. పరిటాల శ్రీరామ్

పరిటాల కుటుంబం రెడ్లకు వ్యతిరేకమని గత నాలుగు తరాలుగా ఒక దుష్ప్రచారాన్ని సృష్టించారని.. అది నేటికీ కొనసాగుతోందని పరిటాల శ్రీరామ్ అన్నారు. పరిటాల శ్రీరాములు దగ్గర నుంచి పరిటాల రవీంద్ర, పరిటాల సునీత, ఇప్పుడు నా వరకు కూడా ఇదే ప్రచారాన్ని చేస్తున్నారన్నారు. ఆ రోజు నుంచి నేటి వరకు తాము ఎక్కడా రెడ్లకు వ్యతిరేకంగా పనిచేసిందిలేదన్నారు. కేవలం పేద ధనిక వర్గాల మధ్య మాత్రమే ఆ రోజు నుంచి గొడవలు జరుగుతున్నాయని శ్రీరాం అన్నారు. తమ వర్గాన్ని దెబ్బతీసిన వారిని, అలాగే దాడులు చేస్తున్న వారితో మాత్రమే మాకు శత్రుత్వం ఉందన్నారు. అంతేకానీ ఇదంతా రెడ్లకు ఆపాదించడం సరైన చర్య కాదన్నారు. ఈ నిజాన్ని ఇప్పటికైనా గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.తెలుగుదేశం పార్టీ కోసం మొదటనుంచి ప్రాణాలు అడ్డుపెట్టి పనిచేస్తున్న వారిలో రెడ్లు కూడా అత్యధికంగా ఉన్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు. రాయలసీమ ప్రాంతంలో రెడ్ల ని కాపులు అంటారని .. వారంతా ఊరికి కాపు కాసేవారని ఊరికి రక్షణగా ఉండేవారని అర్థమని అన్నారు. అలాంటి రెడ్లకు చెడ్డ పేరు తెచ్చే విధంగా జగన్ వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారి తెలుగుదేశం పార్టీ చేస్తున్న ఉద్యమానికి రెడ్లు మద్దతు పలకడం ఇదే తొలిసారి అన్నారు. ఈ ఘనత చెన్నే కొత్తపల్లి మండలానికి చెందిన రెడ్లకు మాత్రమే దక్కుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రమంతా రెడ్లంతా కలిసి రావాలని చంద్రబాబు నాయుడు విషయంలో జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేయాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయలేదని నమ్మేవారిలో రెడ్లు కూడా అధికంగా ఉన్నారని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు ...

### ఒక రెడ్డి నైనా నాకు 5సార్లు బీఫామ్ ఇచ్చిన పార్టీ తెలుగుదేశం.. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

తెలుగుదేశం పార్టీలో ఎక్కడా కులాల తారతమ్యం లేదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. మొదటినుంచి తెలుగుదేశం పార్టీలో ఎంతోమంది రెడ్లకి సముచిత స్థానం ఉందని అందుకు ప్రత్యక్ష ఉదాహరణ నేనేనన్నారు. ఐదుసార్లు నాకు తెలుగుదేశం పార్టీ బీఫామ్ ఇచ్చిందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రిని చేసింది కూడా తెలుగుదేశం పార్టీ నేనని రఘునాథ్ రెడ్డి అన్నారు. గతంలో పరిటాల రవి రెడ్లకు వ్యతిరేకమనే ముద్ర ఉండేదని అప్పట్లో ఈ విషయాన్ని ఆయన స్వయంగా నాకు చెప్పారన్నారు. కానీ ఏ రోజు తారతమ్యాలు మా మధ్య ఉండేవి కాదని.. రఘునాథ్ రెడ్డి అన్నారు. సీఎం జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో 20 వేల మంది తెలుగుదేశం పార్టీ నాయకుల మీద కేసులు పెట్టారంటే ఏ స్థాయిలో అరాచకాలు సాగుతున్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. సౌమ్యుడుగా పేరున్న నామీద కూడా అనేక కేసులు పెట్టారన్నారు అయినప్పటికీ తాము కేసులకు వెనుకాడే ప్రసక్తి లేదని చంద్రబాబు నాయుడుని బయటికి వచ్చేవరకు మా పోరాటం ఆగదన్నారు. ప్రస్తుతం నాతో పాటు పరిటాల సునీత వంటివారికి పదవులు, రాజకీయాలు అవసరం లేదని కానీ మేమంతా కష్టపడుతున్నది ప్రజల కోసమేనన్నది గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### కార్యకర్తల కోసం కోట్ల రూపాయలు ఖర్చుతో వస్తున్న పార్టీ తెలుగుదేశం.. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

అవినీతికి ఆస్కారం లేని స్కిల్ డెవలప్మెంట్ కేసులో మొదట మూడువేల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందన్నారని కొల్లు రవీంద్ర అన్నారు. ఆ తర్వాత 370 కోట్లు అని.. ఆ తర్వాత 250 కోట్లు అని.. ఇప్పుడు 27 కోట్ల రూపాయలు వచ్చారని విమర్శించారు. పార్టీ శ్రేణులు విరాళం రూపంలో డబ్బు ఇస్తే అది అవినీతి అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తలకు ఇన్సూరెన్స్ రూపంలో ఇప్పటివరకు 110కోట్ల రూపాయలు ఖర్చు చేశారని.. అది తెలుగుదేశం పార్టీ క్రెడిబిలిటీ అన్నారు. రాజమండ్రి జైలులో పరిస్థితులు ఎలా ఉంటాయో ప్రత్యక్షంగా చూసానని.. అలాంటి చోట చంద్రబాబుని ఉంచడం సరైనది కాదన్నారు. రోడ్డే వేయని ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు లోకేష్ పై కేసులు పెట్టారని.. అమరావతి వద్దన్న జగన్ ఇప్పుడు అమరావతిలో అక్రమాలు జరిగాయని కేసులు పెడుతున్నారన్నారు. వీటన్నింటికీ రానున్న రోజుల్లో ఏం జగన్ తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. చెన్నే కొత్తపల్లిలో ఇలా రెడ్లంతా కలిసి చంద్రబాబుకు మద్దతు తెలుపడం హర్షనీయమన్నారు...

### జగన్మోహన్ రెడ్డిని రెడ్లంతా వెలివేయాలి.. ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి పిలుపు

సి ఎం జగన్ ని రాష్ట్రంలో రెడ్లంతా వెలివేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి రెడ్లకు ప్రతినిధి కాదు ఆయన వారిని ఉద్ధరించేవాడు కూడా కాదని ఆయన అన్నారు. కడప జిల్లాలోని పులివెందులతో పాటు అనేక ప్రాంతాల్లో జగన్మోహన్ రెడ్డి కుటుంబం సాగించిన దమనకాండలు బలైందంతా రెడ్లే నని ఆయన అన్నారు ఎంతోమంది ఆయన కుటుంబం వల్ల ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. వారు సాగించిన అరాచకాలకు నేను కూడా బాధితుడేన న్నారు. జగన్ చేస్తున్న పనులవల్ల మొత్తం రెడ్డి జాతికే అవమానం కలుగుతోందన్నారు. ప్రజలు మంచి చేయమని అధికారం ఇస్తే అరాచక శక్తిగా మారిపోయారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయకపోయినా అక్రమంగా అరెస్టు చేసి కక్ష తీర్చుకుంటున్నారన్నారు. మొదటినుంచి అతనికి ఫ్యాక్షన్ మనస్తత్వం ఉందని అలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండటం సరికాదన్నారు. చెన్నే కొత్తపల్లిలో ఇలా రెడ్లంతా ఐక్యంగా కలిసి వచ్చి తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడటం సంతోషంగా ఉన్నారు. ఇదే పోరాటస్ఫూర్తితో జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదామని అప్పటివరకు ఈ పోరాటంలో కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### ప్రజాస్వామ్యవాదులంతా ఎక్కడున్నారు... చిలకం మధుసూదన్ రెడ్డి

రాష్ట్రంలో ఏ సంఘటన జరిగినా బయటికి వచ్చే ప్రజాస్వామ్య వాదులంద చంద్రబాబు అరెస్టుపై ఎందుకు స్పందించడం లేదని చిలకం మధుసూదన్ రెడ్డి ప్రశ్నించారు. రెడ్లంతా జగన్ వైపే ఉన్నారనే ఒక అపోహను ఇప్పటికైనా తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి అధినేతను అక్రమంగా అరెస్టు చేస్తే మొత్తం అన్ని వర్గాల వారు రోడ్లపైకి వచ్చారని కానీ ప్రజాస్వామ్యవాదులు మాత్రం దీనిపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇన్నేళ్లు రాష్ట్రానికి సేవలు అందించిన ఒక వ్యక్తిని అన్యాయం గా జైలులో పెడితే వారు నోరు మెదపలేదన్నారు. ఈ అన్యాయంపై కచ్చితంగా రానున్న రోజుల్లో జనసేన టిడిపి కలసి పోరాడుతాయని.. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెబుతాయన్నారు.

## జగన్ పాలనలో నీతి, నిజాయితికి ఉరి తాళ్ళు



- చీరాలలో కొండయ్య ఆధ్వర్యంలో వినూత్న రీతిలో ఆందోళన

చీరాల (చైతన్యరథం): జగన్ పాలనలో నీతి, నిజాయితికి ఉరితాళ్ళు వేశారని, ఎటువంటి అధారాలు లేని కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలు పంపించారని చీరాల నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ ఎం.ఎం.కొండయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అధినేత అక్రమ అరెస్టును ఖండిస్తూ సోమవారం 27వ రోజు వినూత్న రితీలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. జగన్ పాలనలో న్యాయం ఎక్కడ? అంటూ మెడకు ఉరితాళ్ళు తగిలించుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి యాదవ సామాజిక వర్గ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎటువంటి ఆధారాలు లేని కేసులో చంద్రబాబును 30 రోజులుగా జైల్లో ఉంచారని, నాలుగు న్నర సంవత్సరాల నుంచి సిల్క్ కేసులో చిన్న ఆధారం ఇంత వరకు కోర్టులో నిరూపించకలేక పోయారంటే ఇందులో ఎటు వంటి అవినీతి లేదని, కేవలం కక్ష సాధింపులో భాగంగానే అక్రమ అరెస్టు చేశారని అన్నారు. ఎన్ని ఇబ్బం దులకు గురిచేసిన ఈ కేసులో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటమి ఖాయమయ్యే మతిమరిచి మాట్లాడుతున్న జగన్

- నమ్మి 151 సీట్లు ఇస్తే రాష్ట్రాన్ని నడిబజారు పాడేశారు
- వైనాట్ 175 వంటి భ్రమల నుంచి వాస్తవాలు చూడు జగన్: ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): ఓటమి ఖాయమయ్యే సీఎం జగన్ మతిమరిచి మాట్లాడుతున్నారని.. నమ్మి 151 సీట్లు ఇస్తే రాష్ట్రాన్ని నడిబజారు పాల్జేసి ఇంకా సిగ్గులేని మాటలా అని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. సీఎం జగన్ 52 నెలల పాలనలో రాష్ట్రంలో ఏ ఇల్లు సంతోషంగా ఉందో, ఏ ఊరు ప్రశాంతంగా ఉందో కనీసం సమాధానం చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. అంతేకాదు రాష్ట్రంలో ఇదే జగన్ చెబుతున్న పేదలకు - పెత్తందార్లకు మధ్య యుద్ధం అంటే ఏమిటో కూడా ప్రజలందరికీ తెలిసి వచ్చిందన్నారు. ఒకవైపు రాష్ట్రంలో పేదల రక్తమాంసాలు దోచుకుతింటున్న వ్యక్తికి మరొకవైపు ఆ పేదల గురించి మాట్లాడే కనీసం నైతిక హక్కు ఉందా అని ఆయన ఎద్దేవా చేశారు. ఫిబ్రవరిలో వైకాపా ఎన్నికల మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వెళ్దాం అంటున్న జగన్ కనీసం అప్పటికైనా గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి నెల గడుస్తున్నా కనీసం కోర్టుల్లో కనీసం ఒక్క ఆధారం చూపించలేకపోతున్న జగన్ సర్కారుపై రానున్న రోజుల్లో తిరుగుబాటు మరింత ఉద్ధృతం కావడం ఖాయమన్నారు. పాలనా దక్షకుడు, మచ్చలేని రాజకీయ యోధుడు చంద్రబాబును దొంగ కేసులతో జైల్లో పెట్టింది కాక ఆయనేమైనా విప్లవకారుడా అంటున్న వైకాపా బ్యాచ్ త్వరలో పలాయనం చిత్తగించడం తప్పదని ప్రత్తిపాటి జోస్యం చెప్పారు. జగన్ ఇప్పటికైనా వైనాట్ 175 వంటి భ్రమల నుంచి వాస్తవాలు గమనించాలన్నారు. ఒక్కసారి తమ అధినేత బయటకు వస్తే అప్పుడు ఉంటుంది వీళ్లందరికీ అసలైన సినిమా అన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు చేపడుతున్న దీక్షలు, నిరసనలు 27వ రోజు కొనసాగాయి. సోమవారం ముస్లిం మహిళలు, పార్టీ నాయకులతో కలిసి ప్రత్తిపాటి దీక్షలో కూర్చున్నారు. నియోజకవర్గం జనసేన నాయకులు, కార్యకర్తలు దీక్షా శిబిరంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. సాయంత్రం దీక్ష ముగింపు సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడారు. అవినీతి పునాదులపై పుట్టిన వైకాపా కొవ్వొత్తి లాంటిది అయితే తెలుగువాడి ఆత్మగౌరవంతో పుట్టిన తెదేపా అఖండ జ్యోతి లాంటిదని.. నిత్యం వెలుగుతూనే ఉంటుందన్నారు. వ్యవస్థలన్నీ జగన్ వైపు ఉంటే.. ఐదు కోట్ల ఆంధ్రులు చంద్రబాబు వైపు ఉన్నారన్నారు. తెదేపా, జనసేన పొత్తుతో వైకాపా నేతల గుండెల్లో రైళ్లు పరుగెడు తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా నాయకుల ఆటకట్టిస్తామని స్పష్టం చేశారు. తెదేపా శ్రేణులు నూతనోత్సాహంతో పనిచేస్తూ, వచ్చే ఎన్నికల్లో తెదేపా విజయానికి కృషి చేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.

## గుంటూరులో తెలుగుయువత పోస్టు కార్డుల ఉద్యమం

- చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో భారీగా పోస్టుకార్డులు పంపిన యువత

గుంటూరు (చైతన్యరథం) : టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు పోస్టుకార్డులు రాసి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.' We Stand With CBN, YOU ARE THE FUTURE OF AP' అని పోస్టు కార్డులపై తెలుగుయువత, విద్యార్థులు, ప్రజలు రాసిన పోస్టు కార్డులను గుంటూరు నగర కలెక్టరేట్ ఎదుట ఉన్న పోస్టాఫీసు బాక్స్‌లో వేశారు.

ఈ సందర్భంగా రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ... గత నలభై ఏళ్లుగా తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన చంద్రబాబునాయుడు లాంటి నేతకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి తెలుగు ప్రజలు దిగ్భ్రాంతికి లోనవుతున్నారని, అందుకే బాబుకు మద్దతుగా ఏ కార్యక్రమం ఇచ్చినా ప్రజలు ఆంక్షలను సైతం లెక్కచేయకుండా జనప్రవాహంలా ముందుకు వస్తున్నారని అన్నారు. ఇన్నాళ్లు ఏపీ ప్రజల కోసం యువత, విద్యార్థుల భవిష్యత్ కోసం బాబు అండగా ఉన్నారని అటువంటి నాయకుడికి తెలుగుయువతగా మేము సైతం అండగా చంద్రబాబునాయుడు తప్పు చెయ్యలేదని నమ్ముతూ మద్దతు తెలుపుతూ వేల సంఖ్యలో పోస్టు కార్డులు పంపుతున్నామని... బాబుతో నేను ఉద్యమం బాబు అను నేను అంటూ ప్రమాణ స్వీకారం చేసే వరకు యావత్ యువజన విద్యార్థి లోకం కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్, ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు, అధికార ప్రతినిధి షేక్ షుకూర్, కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు, కార్యదర్శి మాచవరపు దాసు తదితరులు పాల్గొన్నారు.




## మళ్లీ నువ్వెందుకు జగన్ రెడ్డి ?

- ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగ యువత ఉసురు తీస్తున్నందుకా?
- ఎప్పుడు ఎన్నికలు జరిగినా చంద్రబాబే సీఎం
- తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు



విశాఖపట్నం (చైతన్యరథం) : నాలుగున్నరేళ్లుగా తన అరాచక పాలనతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి...సిగ్గులేకుండా మళ్లీ జగనే ఏపీకి ఎందుకు కావాలి అనే కార్యక్రమం చేపట్టడం విడ్డూరంగా ఉందని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ధ్వజమెత్తారు. సోమవారం నాడు ఆయన విశాఖపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ..... జగన్ రెడ్డి చేతకాని పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మళ్లీ జగనే ఎందుకు కావాలో ముఖ్యమంత్రి మా ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి. ప్రతి ఏటా జ్యాబ్ క్యాలెండర్ అంటూ ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయకుండా మోసం చేసినందుకా?ప్రతి ఏటా మెగా డీఎస్సీ అని నాలుగున్నరేల్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా నయవంచన చేసినందుకా ప్రత్యేక హెూదాతోనే ఉద్యోగాల విప్లవం అంటూ వీరుడి మాదిరి పోజులిచ్చి...కేసుల మాఫీకి తాకట్టు పెట్టినందుకా?కమీషన్ల కోసం పరిశ్రమలు, పెట్టుబడులు వెళ్లగొట్టి యువతకు ఉపాధి లేకుండా చేసినందుకా?అక్రమ కేసులతో స్కిల్ డెవలప్ మెంట్ ని నిర్వీర్యం చేసి యువత భవితను దెబ్బతీసినందుకా? ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగ యువత ఉసురు తీస్తున్నందుకా? ఏపీపీఎస్సీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చి అప్రతిష్టపాలు చేసినందుకా? ఈ దరిద్రపు పాలనను ఎప్పుడు వదిలించుకుందామా అని ప్రజలు ఎదురు చూస్తుంటే జగన్ మాత్రం ఏపీకి మళ్లీ జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం చేపట్టడం హాస్యాస్పదంగా ఉందని శ్రీరామ్ చినబాబు అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసేందుకు యువత సిద్ధంగా ఉన్నారని చినబాబు పేర్కొన్నారు.

## నాడు కోట్ల ఖర్చుతో రోడ్ల నిర్మాణం - నేడు నిర్వహణ కూడా అధ్వాన్నం

- కాలవ సెల్ఫీ ఛాలెంజ్

రాయదుర్గం (చైతన్యరథం): రాయదుర్గం నుండి నిత్యం ఎక్కువమంది తిరిగే బళ్లారి ప్రధాన రహదారిని తన హయాంలోనే విస్తరించానని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా టిడిపి హయాంలో నిర్మించిన రాయదుర్గం-బళ్లారి రహదారిపై సోమవారం ఆయన 26వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. అధ్వాన్నంగా, గుంతల మయంగా ఉన్న బళ్లారి రోడ్డును తాను రూ.22.75 కోట్లతో విశాలంగా నిర్మించామన్నారు. ప్రతి రోజు బళ్లారి నుండి రాయదుర్గానికి తాను నిర్మించిన రోడ్డుపైనే ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి రాకపోకలు సాగిస్తుంటాడన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ఇలాంటి రహదారి కోసం నిధులు తీసుకొచ్చే యోగ్యత, స్తోమత "కాపు"నకు లేవన్నారు. తన హయాంలో నిర్మించిన రోడ్డుపై ప్రతి రోజు చక్కర్లు కొడుతున్న కాపు, తనపై విమర్శలు చేయడం మానాలని హితవు పలికారు. రాయదుర్గంలో నలు దిక్కులా, ఎటు చూసినా తాను నిర్మించిన రహదారులే దర్శనమివ్వడం తనకు ఎంతో గర్వంగా ఉంటుందన్నారు. నాలుగేళ్లలో ఇలాంటి రహదారిని ఒక్కటైన నిర్మించి ఉంటే చూపించాలని "కాపు"నకు కాలవ సవాల్ విసిరారు. అభివృద్ధి పనులకు నిధులు తీసుకురాలేని ఎమ్మెల్యే ఉత్తర ప్రగల్భాలు పలకడంలో మాత్రం ముందుంటాడని ఎద్దేవా చేశారు. నాలుగున్నర సంవత్సరాల్లో కొత్త రోడ్ల మాట అటుంచితే, ఉన్న వాటి నిర్వహణ కూడా సరిగా చేయలేకపోతున్నారన్నారు. గ్రామీణ రహదారుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉందన్నారు.



ఒకట్రెండు రోడ్లకు నిధులొచ్చినా వాటి పనులను పూర్తి చేయలేదన్నారు. కాపు రామచంద్రారెడ్డి అసమర్థత కారణంగా రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందన్నారు. ఈ ప్రాంతానికి మళ్లీ మంచిరోజులు రావాలంటే ఇక్కడ తెలుగుదేశం గెలవాల్సిన అవసరం ఉందని కాలవ స్పష్టం చేశారు.

## న్యాయం గెలవాలి.. బాబు విడుదల కావాలి : రాంప్రసాద్



కడప (చైతన్యరథం): చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తూ ఆయన కడిగిన ముత్యంల బయటికి రావాలి అని బెస్త సాధికార కమిటీ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ కన్వీనర్ రాంప్రసాద్ కడప ఎన్టీఆర్ సర్కిల్ ఉండి ఒంటిమిట్ట రామాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్ టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మేము సైతం- బాబు కోసం రిలే నిరాహార దీక్షలు

తిరువూరు (చైతన్యరథం): బాబు తో నేను - బాబుకి తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్ష జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో 27వ రోజున గంపలగూడెం మండలం, ఊటుకూరు గ్రామంలో అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి దీక్షను ప్రారంభించిన, తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శావల దేవదత్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరా రెడ్డి, నియోజకవర్గ మరియు మండల నాయకులు, తెలుగు మహిళలు, తెలుగు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నవంబర్ 30న తెలంగాణలో ఎన్నికలు

- ఐదు రాష్ట్రాలకూ మోగిన ఎన్నికల నగారా
- డిసెంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు
- చత్తీస్‌గఢ్‌లో రెండు దఫాలుగా ఎన్నికలు
- మిగిలిన రాష్ట్రాల్లో ఒకే దశలో




**న్యూఢిల్లీ:** దేశంలో మరోసారి ఎన్నికల నగరా మోగింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌ఘర్, మిజోరం రాష్ట్రాలకు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. తెలుగు రాష్ట్రమైన తెలంగాణలో నవంబర్ 30వ తేదీన ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఒక్క చత్తీస్‌ఘర్‌లో మాత్రం రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 3వ తేదీన ఐదు రాష్ట్రాల్లోనూ ఓట్ల లెక్కింపు జరగనుంది. నేటి నుండి ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఐదు రాష్ట్రాల్లోని 679 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో నవంబర్ 30వ తేదీన, రాజస్థాన్‌లో నవంబర్ 23న, మధ్యప్రదేశ్ లో నవంబర్ 17న, మిజోరంలో నవంబర్ ఏడో తేదీన ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. చత్తీస్‌ఘర్‌లో నవంబర్ ఏడున మొదటి విడత, నవంబర్ 17న రెండో విడత పోలింగ్ జరపనున్నారు. తెలంగాణలో 3.17 కోట్లు, రాజస్థాన్‌లో 5.25 కోట్లు, మధ్యప్రదేశ్‌లో 5.6 కోట్లు, చత్తీస్‌ఘర్‌లో 3.02 కోట్లు, మిజోరంలో 8.52 లక్షల ఓటర్లు ఉన్నారు. తెలంగాణలో మొత్తం 119 నియోజకవర్గాలు ఉండగా, మధ్యప్రదేశ్‌లో 230, రాజస్థాన్‌లో 200, చత్తీస్‌ఘర్‌లో 90, మిజోరంలో 40 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం తెలంగాణలో భారస, మధ్యప్రదేశ్‌లో బిజెపి, రాజస్థాన్, చత్తీస్‌ఘర్‌లో కాంగ్రెస్, మిజోరంలో మిజో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి. చత్తీస్‌ఘర్‌లో మొదటి విడతలో 20 స్థానాలకు, రెండో విడతలో 70 స్థానాలను పోలింగ్ జరగనుంది.

తెలంగాణలో నవంబర్ మూడో తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. నవంబర్ పదిలో నామినేషన్స్ వేయాలి. నవంబర్ మూడో తేదీన నామినేషన్లను పరిశీలిస్తారు. నవంబర్ 15వ తేదీలోపు నామినేషన్లను ఉపసంహరించుకోవాల్సి ఉంటుంది. నవంబర్ 30వ తేదీన పోలింగ్ నిర్వహిస్తారు. డిసెంబర్ మూడో తేదీన ఫలితాలు ప్రకటిస్తారు. తెలంగాణలో మొత్తం 3.17 కోట్ల ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓట్లు 1.58 కోట్లు కాగా, మహిళల ఓట్లు 1.58 కోట్లుగా ఉన్నారు. తొలిసారి ఓటు హక్కు వచ్చిన వారు 8.11 లక్షల మంది ఉన్నారు. ఈసారి కొత్తగా ఓటు హక్కు కల్గిఉన్నవారు 17.01 లక్షల మంది ఉన్నారు. మొత్తం ఓటర్లలో దివ్యాంగులు 5.06 లక్షల మంది, 80 ఏళ్ల పైబడిన ఓటర్లు 4.4 లక్షల మంది ఉన్నారు.

## ముడిచమురు ధరలు పెరిగితే ముప్పు తప్పదు

- పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరీ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** ఇజ్రాయెల్-హమాస్ వార్ జరుగుతున్న నేపథ్యంలో మధ్య ప్రాచ్యంలో నెలకొన్న వివాదాన్ని భారత్ నిశితంగా పరిశీలిస్తోందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య భీకర దాడులతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 3 డాలర్లు పైగా పెరిగిన క్రమంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

హమాస్ దాడులతో మధ్యప్రాచ్యంలో రాజకీయ అనిశ్చితి కారణంగా చమురు సరఫరాలపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. వివాదం సాగుతున్న ప్రాంతంలో వాణిజ్య ప్రాధాన్యతపై ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరీ మాట్లాడుతూ అంతర్జాతీయ ఇంధనానికి ఆ ప్రాంతం సెంట్రల్ హబ్‌గా ఉందని, ఎలాంటి పరిస్థితులు ఉత్పన్నమైనా భారత్ దీటుగా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉందని అన్నారు. అంతర్జాతీయంగా ఇలాంటి అనిశ్చితి పరిస్థితులు సురక్షిత ఇంధనాల వినియోగం ప్రాధాన్యతను పెంచుతాయని చెప్పారు. ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటితే ద్రవ్యోల్బణం పరుగులు పెడుతుందని, భారత్ వంటి ముడిచమురు దిగుమతి దేశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## టోల్ ట్యాక్స్ వసూళ్లు నిలిపివేయాలి

- లేకపోతే టోల్ బూత్‌లు తగలబెడతాం: రాజ్ ఠాక్రే



ముంబై: మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్‌ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రే మహారాష్ట్ర ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో టోల్ ట్యాక్స్ వసూళ్లను నిలిపివేయాలని సోమవారం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ కార్యకర్తలు టోల్ బూత్‌లను తగలబెడతారని హెచ్చరించారు. అలాగే చిన్న వాహనదారుల నుంచి టోల్ కలెక్షన్లు అడ్డుకుంటారని చెప్పారు.

కాగా, మీడియాతో మాట్లాడిన రాజ్ ఠాక్రే, టోల్ ట్యాక్స్ వసూళు పెద్ద స్కామ్ అని ఆరోపించారు. ప్రతి ఏటా అవే కంపెనీలకు టోల్ వసూళ్ల కాంట్రాక్ట్‌లు ఎలా దక్కుతున్నాయని ప్రశ్నించారు. ఇప్పటికే రోడ్ ట్యాక్స్ చెల్లిస్తుండగా టోల్ ట్యాక్స్ ఎందుకు చెల్లించాలి అని నిలదీశారు. ఈ డబ్బంతా ఎక్కడకు వెళ్తున్నదని ప్రశ్నించారు. అయినప్పటికీ రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని విమర్శించారు. చిన్న వాహనాలకు టోల్ ట్యాక్స్ ఎత్తివేస్తామంటూ అధికారంలో ఉన్న నాయకులు గతంలో ఇచ్చిన హామీల వీడియో క్లిప్‌లను ప్లే చేయాలంటూ తనదైన శైలిలో అనుచరులతో అన్నారు.

మరోవైపు సీఎం ఏక్‌నాథ్ షిండేతో దీని గురించి తాను మాట్లాడతానని రాజ్ ఠాక్రే తెలిపారు. ఆయన స్పందన చూసిన తర్వాత తమ పార్టీ కార్యకర్తలు రంగంలోకి దిగుతారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని టోల్ బూత్‌ల వద్దకు వారు వెళ్తారని, చిన్న వాహనదారుల నుంచి టోల్ ట్యాక్స్ వసూలు చేయడాన్ని అడ్డుకుంటారని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం తమ కార్యకర్తలపై చర్యలు తీసుకుంటే అప్పుడు టోల్ బూత్‌లను తగలబెడతామని ఆయన హెచ్చరించారు.

## జనజీవనాన్ని అస్తవ్యస్థం చేసిన సిక్కిం వరదలు

- 82 కి చేరిన మృతుల సంఖ్య..
- చిక్కుకున్న 3 వేల మంది టూరిస్టులు

**గ్యాంగ్ టక్:** సిక్కింలో క్లౌడ్ బరస్ట్ కారణంగా సంభవించిన వరదలు జన జీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. వరదల్లో కొట్టుకుపోయి మృతి చెందిన వారి సంఖ్య తాజాగా 82 కు చేరింది. లాచెన్, లాచుంగ్ పట్టణాలలో 3 వేల మంది పర్యాటకులు చిక్కుకుపోయినట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు. గురుడోంగ్ మార్ సరస్సుకు వెళ్లే పర్యాటకులు లాచెన్ లో స్టే చేస్తారు. 5 రోజుల క్రితం అలాగే వెళ్లిన ప్రయాణికులు అకస్మాత్తుగా వరదలు రావడంతో అక్కడే చిక్కుకుపోయారు. చాలా రోజుల వరకు ఇంటర్నెట్ పని చేయకపోవడంతో అధికారులకు సమాచారాన్ని చేరవేయడంలో ఆలస్యం అయినట్లు తెలుస్తోంది. ఈ వరదల్లో ఆర్మీ జవాన్లు సైతం గల్లంతయ్యారు. గల్లంతైన సైనికుల కోసం దళాలు సర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. ఒకే జిల్లాలో సుమారు 50 గ్రామాలు, పట్టణాలు దెబ్బతిన్నాయి. దాదాపు 30 వేల మంది ప్రభావితమయ్యారని అధికారులు చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి చుంగ్ తాంగ్ లో చిక్కుకున్న 56 మందిని రక్షించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించక పోవడంతో ఆదివారం రెస్క్యూ ఆపరేషన్ కి ఇబ్బంది అయింది. నిన్న మంగన్, గ్యాంగ్ టక్ లో మళ్లీ భారీ వర్షం కురిసింది. ఇవాళైనా రెస్క్యూ ఆపరేషన్ వేగం పుంజుకుంటుందని ఆశిస్తున్నట్లు ఓ అధికారి తెలిపారు. నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందం సోమవారం గ్యాంగ్ టక్ రానుంది. నష్ట అంచనా అనంతరం నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించనుంది. వరద బాధిత కుటుంబాలకు సైన్యం ఆహారం, వైద్యం తదితర సౌకర్యాలు కల్పిస్తోంది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.



## బాణాసంచా యూనిట్‌లో అగ్నిప్రమాదం..!

- తొమ్మిది మంది దుర్మరణం
- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం ఎంకే స్టాలిన్



**అరియలూరు :** తమిళనాడులో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. అరియలూరు జిల్లాలోని ఓబాణాసంచా యూనిట్‌లో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు సీఎం ఎంకే స్టాలిన్ సంతాపం తెలిపారు. అలాగే మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.3లక్షలు, ప్రమాదంలో గాయపడ్డ వారికి రూ.50వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని విరగలూరు గ్రామంలోని ఓ ప్రైవేటు యూనిట్‌లో ఈ ఘటన జరగ్గా.. అయితే, ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రమాదంలో గాయపడ్డ ఐదుగురిని తంజావూరు మెడికల్ కాలేజీలో చేర్పించినట్లు అధికారులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# ఇజ్రాయెల్‌కు మద్దతుగా.. అమెరికా యుద్ధ నౌకలు

**1,100 మంది మృతి, 700 మందికి గాయాలు - పూర్తి దిగ్బంధంలో గాజా..**



ఇజ్రాయెల్ సైన్యం, పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతూనే ఉంది. హమాస్ మిలిటెంట్లు, ఇజ్రాయెల్ జవాన్ల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. గాజా నుంచి ఇజ్రాయెల్ భూభాగంలోకి చొచ్చుకువచ్చిన తీవ్రవాదులు వీధుల్లో జవాన్లతో తలపడుతున్నారు. హమాస్ దుశ్చర్య పట్ల ప్రతీకారంతో రగిలిపోతున్న ఇజ్రాయెల్ సైన్యం పెద్ద సంఖ్యలో రాకెట్లను గాజాపై ప్రయోగించింది.

ఇజ్రాయెల్‌కు ప్రపంచ దేశాలు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా తూర్పు మధ్యధరా సముద్ర ప్రాంతానికి విమాన వాహక నౌకను పంపాలని అమెరికా నిర్ణయించింది.

ఇజ్రాయెల్, హమాస్ మధ్య కొనసాగుతున్న సంఘర్షణలో, గాజా స్ట్రిప్‌లో 1,23,000 మందికి పైగా నిరాశ్రయులతో, మరణాల సంఖ్య 1,100 కంటే ఎక్కువ పెరిగింది. యుద్ధం ఉధృతంగా సాగుతున్న తరుణంలో అమెరికా మద్దతుగా ఇజ్రాయెల్‌కు యుద్ధనౌకలు, ఫైటర్ జెట్ స్క్వాడ్రన్‌లను మోహరించింది. శనివారం నాడు హమాస్ ఇజ్రాయెల్‌పై రాకెట్ల దాడిని ప్రారంభించినప్పుడు, పౌరులను కాల్చి చంపిన, బందీలను తీసుకున్న యోధుల తరంగాన్ని పంపినప్పుడు పోరాటం ప్రారంభమైంది. ఇజ్రాయెల్ గాజాపై వైమానిక దాడులతో ప్రతిస్పందించింది, అప్పటి నుండి వివాదం తీవ్రమైంది. సోమవారం, ఇజ్రాయెల్ మిలిటరీ రాత్రిపూట ఘర్షణలలో దిగ్బంధించబడిన మరియు దరిద్రమైన గాజా స్ట్రిప్‌లో 500 కంటే ఎక్కువ లక్ష్యాలను ఛేదించింది. ఇజ్రాయెల్ సైన్యం భద్రతా అడ్డంకుల వెంట చాలా చొరబాట్లపై నియంత్రణను తిరిగి పొందినట్లు తెలిపింది. గాజా స్ట్రిప్ నుండి శనివారం జరిగిన ఆకస్మిక దాడి తర్వాత ఇజ్రాయెల్‌కు తన మద్దతును ధృవీకరించడానికి యునైటెడ్ స్టేట్స్ తరలించబడింది, "రాక్ సాలిడ్" మద్దతు, సంఘర్షణ నుండి దూరంగా ఉండాలని ఇతర పార్టీలను హెచ్చరించింది. మరణించి, బందీలుగా ఉన్నవారిలో తమ పౌరులు ఉన్నారనే నివేదికలను ధృవీకరించడానికి అమెరికా కూడా కృషి చేస్తోంది.

అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ తాజా సైనిక సహాయాన్ని పంపుతూ ఆదివారం మద్దతు ప్రదర్శనలో అమెరికా నౌకలు, యుద్ధ విమానాలను ఇజ్రాయెల్‌కు దగ్గరగా తరలించాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ స్క్వాడ్రన్‌లను పెంచుతూనే తూర్పు మధ్యధరా ప్రాంతానికి విమాన వాహక నౌక అమెరికా గెరాల్డ్ అర్.. ఫోర్డ్, దానితో పాటు వచ్చే యుద్ధనౌకలను పంపుతున్నట్లు పెంటగాన్ తెలిపింది. ఈ పోరాటం పౌరులపై కూడా టోల్ తీసుకుంది, సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి గాజా స్ట్రిప్‌లో 123,000 మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. 73,000 మందికి పైగా పాఠశాలల్లో ఆశ్రయం పొందుతున్నారని ఐక్యరాజ్యసమితి సోమవారం తెలిపింది. ఇజ్రాయెల్ దళాలు, ఇరాన్-మద్దతుగల హిజ్బుల్లా మిలీషియా ఫిరంగి, రాకెట్ కాల్పులతో ఈ ప్రాంతంలోని ఇతర ప్రాంతాలకు కూడా ఈ వివాదం వ్యాపించింది. ఈజిప్టులో, ఇద్దరు ఇజ్రాయెల్ పర్యాటకులను ఒక గైడ్‌తో పాటు కాల్చి చంపారు. సంయమనం కోసం ప్రపంచవ్యాప్తంగా విజ్ఞప్తులు వచ్చాయి.



ఇరాన్, హిజ్బుల్లా, వివిధ మధ్యప్రాచ్య దేశాలలోని నిరసనకారులు హమాస్‌ను ప్రశంసించగా, పశ్చిమ దేశాలు ఎక్కువగా ఇజ్రాయెల్‌కు అండగా నిలిచాయి.

భారతీయులు క్షేమం..ఇజ్రాయెల్, గాజాలో భారతీయులంతా ఇప్పటిదాకా క్షేమంగా ఉన్నట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. వారికి ప్రమాదం ఏమీ లేదని చెప్పారు. ఇజ్రాయెల్‌లో దాదాపు 18,000 మంది భారతీయులు నివసిస్తున్నారు. భారతీయులకు తాము అందుబాటులో ఉంటున్నామని, వారి తగిన సలహాలు సూచనలు ఇస్తున్నామని భారత రాయబార కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు గాజాలో వాతావరణం భయంకరంగా ఉందని అక్కడి భారతీయులు చెప్పారు. ఇంటర్నెట్, విద్యుత్ సౌకర్యం పూర్తిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.

## భవనాన్ని ఢీకొని 1000 పక్షులు మృతి



ఒకే రోజు ఓ భవనాన్ని ఢీకొని 1000 పక్షులు మృతిచెందారు. ఈ దారుణ ఘటన అమెరికాలోని చికాగోలో చోటుచేసుకుంది. భారీ సంఖ్యలో పక్షులు చనిపోయి ఉండటం చూసి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పక్షులన్నీ శీతాకాలంలో వలస కోసం వెళ్లి తిరిగొస్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తోంది. సాధారణంగా పక్షులన్నీ కూడా వలస కోసం దక్షిణ అమెరికాకు వెళ్లి వస్తుంటాయి. చికాగోలోని మెక్‌కార్మిక్ ప్రాంతంలో రెండున్నర కిలోమీటర్ల వరకూ ఈ పక్షులు మృతిచెంది కుప్పలు కుప్పలుగా పడిపోవడంతో కలకలం రేపింది.

చనిపోయిన పక్షుల్లో కొన్నింటిని స్థానికులు ఆస్పత్రులకు తీసుకెళ్లి టెస్ట్ చేయించారు. ఓ భవనాన్ని ఢీకొని కింద పడిపోవడం వల్లే ఆ పక్షులన్నీ చనిపోయినట్లుగా చికాగో బర్డ్ కొలిజన్ మానిటర్స్ డైరెక్టర్ అన్నెట్ ప్రిన్స్ తెలిపారు. ఆ పక్షుల్లో కొన్ని చనిపోగా మరికొన్ని గాయాలపాలయ్యాయి. ఏటా శీతాకాలంలో దాదాపు 15 లక్షల పక్షులు వలస వెళ్తూ ఉండగా అందులో టేనస్సీ వార్బ్లర్స్, హెర్మిట్ థ్రష్, అమెరికన్ వుడ్‌కాక్స్, మరికొన్ని జాతి పక్షులు ఉన్నాయి.

## హాంబర్గ్ విమానాశ్రయంలో రెండు గంటల పాటు రాకపోకలకు అంతరాయం



ఇరాన్ నుండి వచ్చిన విమానానికి అధికారులు ముప్పు రావడంతో సోమవారం హాంబర్గ్ విమానాశ్రయానికి, బయలుదేరే విమానాలను సుమారు 2 గంటల పాటు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఉత్తర జర్మనీలోని విమానాశ్రయంలో టేకాఫ్‌లు, ల్యాండింగ్‌లు మధ్యాహ్నం 12:40 గంటలకు నిలిపివేయబడ్డాయి, కొన్ని వచ్చే విమానాలు ఇతర ప్రదేశాలతో పాటు హన్నోవర్‌కు మళ్లించబడ్డాయి, జర్మన్ వార్తా సంస్థ తెలిపింది. ఆలస్యం అయ్యే అవకాశం ఉందని విమానాశ్రయం తన వెబ్ సైట్‌లో హెచ్చరించినప్పటికీ, తర్వాత కార్యకలాపాలు పునఃప్రారంభించబడ్డాయి. ఫెడరల్ పోలీసులు సోమవారం ఉదయం టెహ్రాన్-హాంబర్గ్ విమానంపై దాడి గురించి ఇమెయిల్ ద్వారా బెదిరింపు అందుకున్నారని, వారు వివరాలు ఇవ్వనప్పటికీ దానిని తీవ్రంగా పరిగణిస్తున్నారని చెప్పారు.

# అఫ్గానిస్థాన్ భూకంపంలో.. 2వేలు దాటిన మృతుల సంఖ్య

**అమెరికాలో భూకంపం రిక్టర్ స్కేలుపై 4.5 తీవ్రతతో ప్రకంపనలు**



అఫ్గనిస్తాన్‌లో ఆదివారం చోటుచేసుకున్న భూకంప మరణాల సంఖ్య 2500 దాటింది. దాదాపు 10వేల మంది గాయాలపాలై ఆస్పత్రుల్లో చేరారు. భూకంపంతో చిగురుటా కులా వణికిపోయిన హెరాత్ ప్రావిన్స్ లోని జిందా జన్ జిల్లాలోని 13 గ్రామాలలో వేలాది ఇళ్లు కూలిపోయాయి. మరో వందలాది ఇళ్లు స్వల్పంగా ధ్వంసమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఈమేరకు వివరాలతో అఫ్గనిస్తాన్‌కు చెందిన మీడియా సంస్థల్లో కథనాలు పబ్లిష్ అయ్యాయి. ఈవివరాలను తాలిబాన్ విపత్తు నిర్వహణ శాఖ ప్రతినిధి జనన్ సైక్ కూడా ధ్రువీకరించారు. ఈ భూకంపం సమయంలోనే భూమి 5సార్లు కంపించింది. రిక్టర్ స్కేలుపై వరుసగా 5.5, 4.7, 6.3, 5.9, 4.6 తీవ్రత నమోదైంది. ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. ఈ విపత్తులో ఇప్పటివరకు 2వేల మంది మరణించగా.. వేల మంది నిరాశ్రయులు అయ్యారు. హెరాత్ జిల్లాలో నాలుగు గ్రామాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

జిందా జన్ జిల్లాలో ఏడుసార్లు భూ ప్రకంపనలు సంభవించాయి. ఈ జిల్లాలో సంభవించిన ఐదు ప్రకంపనల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వీక్ గా ఉన్న ఇళ్లన్నీ పేకమేడల్లా కూలిపోయాయని అమెరికాకు చెందిన జియోలాజికల్ సర్వే సంస్థ వెల్లడించింది. జిందా జన్ జిల్లాలో 7.7 కి.మీ లోతులో భూకంప కేంద్రం ఉందని తెలిపింది. ఈ భూకంపం ప్రభావంతో అఫ్గనిస్తాన్ లోని హెరాత్ ప్రావిన్స్ లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ, టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థ స్తంభించాయి. ఈనేపథ్యంలో చైనా 'సర్కారు తక్షణ ఆర్థికసాయంగా హెరాత్ ప్రావిన్స్ కోసం దాదాపు రూ.1.66 కోట్లను అందించింది.

### అమెరికాలో భూకంపం

అమెరికాలో భూకంపం భయాందోళన కలిగించింది. వాషింగ్టన్ - పశ్చిమ వాషింగ్టన్‌లో ఆదివారం సాయంత్రం 4.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీంతో అక్కడి ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భూప్రకంపనలు రావడంతో ఒక్కసారిగా అందరు బయటకు వచ్చారు. పసిఫిక్ నార్త్‌వెస్ట్ సీస్మిక్ నెట్‌వర్క్ ప్రకారం.. రాత్రి 7:21 గంటలకు మారోస్టోన్ ద్వీపం కింద భూకంప కేంద్రంగా గుర్తించారు. అయితే ఈ భూకంపం 57 కిలోమీటర్ల లోతులో వచ్చి ఉంటుందని అక్కడి భూకం కేంద్ర అధికారులు తెలిపారు. భూకంపం సీటెల్‌కు వాయువ్యంగా ఉన్న పుగెట్ సౌండ్ రీజియన్‌లో.. పోర్ట్ టౌన్‌సెండ్‌కు దక్షిణంగా వాషింగ్టన్‌లోని మారోస్టోన్‌కు దక్షిణంగా 2.5 మైళ్ల దూరంలో ఉన్నట్లు తాజా నివేదికలు చెబుతున్నాయి.

# ప్రపంచంలోనే అతి పెద్ద ఆధునిక హిందూ దేవాలయం న్యూజెర్సీలో ప్రారంభం



న్యూజెర్సీ అక్షరధామ్ అని పిలువబడే భారతదేశం వెలుపల ప్రపంచంలోని అతిపెద్ద ఆధునిక హిందూ దేవాలయం, అక్టోబర్ 8, ఆదివారం నాడు ఘనంగా ప్రారంభోత్సవం జరుపుకుంది. ఈ స్మారక నిర్మాణ అద్భుతం విశాలమైన 126 ఎకరాల భూమిని కలిగి ఉంది, చేతివృత్తుల వారి అచంచలమైన అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుంది. వాలంటీర్లు సుమారు 4.7 మిలియన్ గంటల పాటు రెండు మిలియన్ క్యూబిక్ అడుగుల రాయిని చేతితో చెక్కారు.

న్యూజెర్సీ అక్షరధామ్ నిర్మాణంలో ఇటలీ నుండి సేకరించిన నాలుగు రకాల పాలరాయి, బల్గేరియా నుండి సున్నపురాయిని ఉపయోగించారు. ఈ విలువైన పదార్థాలు నమ్మశక్యం కాని ప్రయాణాన్ని ప్రారంభించాయి. మొదట భారతదేశానికి ప్రయాణించి, ఆపై ప్రపంచవ్యాప్తంగా 8,000 మైళ్లకు పైగా ప్రయాణించి న్యూజెర్సీలో తమ చివరి గమ్యాన్ని చేరుకున్నాయి ఆన్-సైట్ ఒకసారి. ఈ క్లిష్టమైన చెక్కిన రాతి ముక్కలు ఒక భారీ జిగ్సా పజిల్ లాగా సమావేశమై, ఈ విస్మయం కలిగించే హిందూ దేవాలయానికి దారితీశాయి.

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ బోచసన్వాసి శ్రీ అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ సంస్థ యొక్క ఆలోచన, ఇది స్వామినారాయణ వర్గంలో పాతుకుపోయిన ప్రపంచ మత, పౌర సంస్థ న్యూజెర్సీ అక్షరధామ్ BAPS ద్వారా నిర్మించబడిన మూడవ "అక్షరధామ్" లేదా "దైవిక నివాసం"గా గుర్తించబడింది. BAPS ప్రధాన కార్యాలయం ఉన్న న్యూఢిల్లీ, గుజరాత్లో దాని పూర్వీకుల అడుగుజాడలను అనుసరిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 1,200 కంటే ఎక్కువ దేవాలయాలు మరియు 3,850 కేంద్రాల విస్తారమైన నెట్వర్క్ BAPS లెక్కలేనన్ని వ్యక్తుల ఆధ్యాత్మిక ప్రకృతి దృశ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.. ముఖ్యంగా, న్యూజెర్సీ అక్షరధామ్ను సృష్టించే ప్రయాణం సవాళ్లతో కూడుకున్నది కాదు. 2021లో, అలయ నిర్మాణ సమయంలో బలవంతపు కార్మికులు, సరిపోని వేతనాలు, దుర్భరమైన పని పరిస్థితులపై ఒక సివిల్ దావా వివాదాన్ని, విమర్శలను రేకెత్తించింది. ఏది ఏమైనప్పటికీ, ఈ ఆలయం ఇప్పుడు స్థితిస్థాపకత, అచంచలమైన విశ్వాసానికి చిహ్నంగా నిలుస్తుంది. దేశవ్యాప్తంగా భక్తులు, ఆరాధకులను ఆకర్షిస్తుంది. న్యూజెర్సీ అక్షరధామ్ ప్రారంభోత్సవం హిందూ డయాస్పోరాలో ఒక ముఖ్యమైన క్షణాన్ని సూచిస్తుంది మరియు లోతైన ఆధ్యాత్మిక, వాస్తుశిల్ప సాధన కోసం సామూహిక అంకితభావం యొక్క శక్తికి నిదర్శనంగా పనిచేస్తుంది.


వ్యవస్థలను భ్రష్టు పట్టించిన పిచ్చి జగన్
ప్రభుత్వ వ్యవస్థలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం,
కక్ష సాధింపులకు వాడుకుంటున్న సైకో జగన్